ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 18, అక్టోబర్ 2024 16 పేజీలు



## భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ

ఖమ్మంలో చత్రపతి శివాజీ ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్

16వ పేజీలో...

# ఐఈడీ పేల్చిన మావోయిస్టులు

### స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌కు స్వల్పగాయాలు తప్పిన ప్రమాదం



చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలంలోని ఎర్రంపాటు అటవీ ప్రాంత గ్రామంలో పోలీసులే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ మందుపాతర పేలి స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ... ఏరియా డామినేషనల్‌లో భాగంగా చర్ల సీఐ రాజువర్మ నేతృత్వంలో స్పెషల్ పార్టీ పోలీసులు

2వ పేజీలో...



# నారాయణరావుపేట గ్రామాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి

2వ పేజీలో...



### గిరిజన సాంప్రదాయం ఉట్టి పడేలా తీర్చిదిద్దాలి
### పర్యాటకులకు ఆకర్షణీయ కేంద్రంగా నారాయణరావుపేట గ్రామం
### దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జితేష్ వీ.పాటిల్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గిరిజన సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలోని నారాయణరావుపేట గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడతానని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామాన్ని గురువారం సాయంత్రం ఆయన సందర్శించారు. గత పది రోజుల్లో జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించడం ఇది రెండవ సారి. ఏజెన్సీలో ఉన్న నారాయణరావుపేట గ్రామం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ఎన్నోఅవకాశాలు ఉన్నాయని, నారాయణరావుపేట వాగు ఆ గ్రామంలో పూర్వీకులు మట్టితో నిర్మించిన ఇండ్లు పచ్చటి చెట్లు, ఇక్కడ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా




# కుల గణనకు.. కసరత్తు

### 60 రోజుల్లో కుల గణన పూర్తి చేసేందుకు చర్యలు

- సిబ్బంది వివరాల సేకరణ
- 24 నుంచి బహిరంగ విచారణ
- ఓటర్ జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే
- అన్ని వర్గాల కుటుంబాల వివరాల సేకరణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త : బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు ఐక్యంగా ఉద్యమించి కుల గణన విషయంలో విజయం సాధించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వం కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మార్గదర్శకాలు రూపొందించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. రెండు మూడు రోజుల్లో కుల గణనకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అధికారులు కులగణనకు కసరత్తు ప్రారంభించారు.**

ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయగానే 60 రోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. కుల గణనకు ఎన్యుమరేటర్లు అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు ఎన్యుమరేటర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. బీసీ జనాభా ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్టి,



2 లో..



14వ పేజీలో...

# తహసీల్దార్‌పై కలెక్టర్ ఆగ్రహం

**ఆర్డీవో రహస్య నివేదికలో ఏముంది**

**వేంసూరు మండలంలో రచ్చరచ్చ అవుతున్న రెవెన్యూ తీరు**

సత్తుపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: మండల స్థాయి అధికారి హుందాతనంతో ఉండేలా తప్ప చీఫ్‌గా వ్యవహరించి తన హోదాను దిగజార్చుకుంటే సమాజంలో నైతిక విలువలు ఉండవు. వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఎ.రాజు వ్యవహార తీరు పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వార్త దినపత్రికలో రోడ్డెక్కిన రెవెన్యూ, తహసీల్దార్ వేధింపులు అనే శీర్షికణ గురువారం ప్రచురితమవడంతో ఈ వార్తపై కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్ తీరుపై తీవ్రంగా చర్చ జరిగినట్లు తెలిసింది.

# కుల గణనకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

మైనార్టీ ఇతర వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు వీలుగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అంతేకాకుండా సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి తదితర విషయాలను కూడా అంచనా వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. మేరకు ఎంతమంది సిబ్బంది అవసరము జిల్లా స్థాయిలో అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 2011 తర్వాత బీసీ జనాభా పెరిగింది. ఓసిలతో పోలిస్తే బీసీ జనాభా అధికంగా ఉంది. కుల గణన చేయడం ద్వారా పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు కుల గణన ప్రామాణికం కానుంది. ఇది ఇలా ఉండగా 2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కించారు. బీసీల లెక్కలను తేల్చలేదు. దశాబ్ద కాలంగా బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కుల గణనకు ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. మార్గదర్శకాలు ప్రభుత్వము విడుదల చేయగానే ఎన్యుమరేటర్లు నియమించి ఇంటింటి సర్వే ప్రారంభించనున్నారు. అన్ని వర్గాల కుటుంబాల వివరాలు సేకరించనున్నట్లు బీసీ కమిషన్ స్పష్టం చేసింది. గడువులోగా సర్వే పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు బీసీ కమిషన్ కూడా కార్యాచరణను రూపొందిస్తుంది. ఈ సర్వేలో బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వర్గాల కుటుంబాల వివరాలను సేకరించేందుకు బీసీ కమిషన్ సిద్ధమవుతుంది. జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్ల పెంపు పలుకులాల గ్రూపుల్లో మార్పులు తదితర అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర సిఫారసులతో నివేదికలు అందించేందుకు బీసీ కమిషన్ చర్యలు తీసుకుంటుంది. సర్వే నిమిత్తం ప్రభుత్వము 150 కోట్లు కేటాయించింది. ఓటరు జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ కార్యాచరణను సిద్ధం చేస్తుంది. సర్వే నిమిత్తం అవసరమైన యంత్రాంగం బీసీ కమిషన్‌వద్ద లేకపోవడంతో ప్రణాళిక శాఖను నోడల్ విభాగంగా పేర్కొంది. ప్రభుత్వము ఆదేశాలతో ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10,000 మంది సూపర్వైజర్లు అవసరమని అంచనా వేశారు. ఒక్కొక్కరు రోజు కనీసం 15 నుండి 20 కుటుంబాల సర్వే చేస్తారని బీసీ కమిషన్ పేర్కొంది. ప్రస్తుతము 54 రకాల వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. యాప్ల ఆన్‌లైన్లలో వివరాలు తీసుకోవాలని భావించిన సమగ్ర సర్వే చేసేందుకు కాగిత రూపంలో ఫారాన్ని ఎంపిక చేశారు. న్యాయ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను నమోదు చేశాక కుటుంబ సభ్యుల సంతకాలను తీసుకుంటారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే వివరాలన్నీ సర్వే పోర్టల్లో నమోదు చేస్తారు ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. కొన్ని కులాల గ్రూపులు మార్చాలని డిమాండ్ చేస్తుండడంతో బీసీ కమిషన్ పరిశీలిస్తుంది.

సమగ్ర కుటుంబ సర్వేతో వాస్తవాలు స్పష్టమవుతాయి. సంచార జాతుల కుటుంబాలకు సంబంధించి సర్వే విషయంలో కూడా బీసీ కమిషన్ ఆలోచన చేస్తుంది. ఈ నెల 24న పూర్వ 10 జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టి అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకునేందుకు కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషన్‌కూడా జారీ చేయనుంది. బహిరంగ విచారణ అనంతరం సర్వేను ప్రారంభించి గడువులోగా ప్రభుత్వానికి బీసీ కమిషన్ నివేదిక ఇవ్వనుంది. ఏది ఏమైనా పనికి బీసీ కుల గణనతో గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 జనవరిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ ఏడాది డిసెంబర్ వరకు కుల గణన సర్వే కొన సాగనున్నందున ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

# నారాయణరావుపేట గ్రామాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

ఉందని, టూరిజం ప్రాంతంగా ఈ గ్రామంలో గిరిజన సాంప్రదాయాలైన వంటకాలు, ఔషధ మొక్కలు, వెదురుతో నిర్మించిన గుడిసెలు, గిరిజన సాంప్రదాయ ఆహారం అయిన జొన్న, రాగి, తదితర ఆహారాలను తయారు చేసి పర్యాటకులకు అందిస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. నారాయణరావుపేట గ్రామంలోని ఆదివాసీల పూర్వీకులు మొకరాలు, వెదురుకర్రలతో నిర్మించిన వెంకటేష్ అనే గిరిజనుడి గృహాన్ని ఆయన సందర్శించారు. ఇంటిని పరిశీలించి గిరిజనులు, సాంప్రదాయంగా చేసుకుని మట్టితో కట్టుకునే గోడలు, ఇండ్లలోని సీలింగ్ కోసం వెదురును ఉపయోగించాలని, ఇంటి ముందు పందిరి కూడా వెదురుతో నిర్మించుకోవాలని, గ్రామంలోని టూరిస్టులు సేద తీరేలా కొన్ని గృహాలను నిర్మించి, వచ్చిన టూరిస్టులను గిరిజన సాంప్రదాయాలతో ఆహ్వానించి సాంప్రదాయ తయారీతో బొకేలను తయారు చేసి టూరిస్టులకు అందించాలని, టూరిస్టులు సేద తీరేలా పరిసరాలు పచ్చటి చెట్లతో ఆహ్లాదకరంగా ఉండాలని, అందుకు ప్రభుత్వ పరంగా తమ వంతు సహాయాన్ని అందిస్తామని, గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకుని ఇదొక టూరిస్టు ప్రాంతంగా అభివృద్ధి చెందేలా అధికారులు, గ్రామస్తులు కలిసి పనిచేయాలన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం, పర్ణశాల వచ్చే యాత్రికులు ఈ గ్రామాన్ని కూడా సందర్శించి ఆహ్లాదం పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ముక్కోటి పర్వదినం నాటికల్లా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పర్యాటకుల కోసం టాయిలెట్ల నిర్మాణం కూడా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం మట్టితో గోడలను నిర్మించుకోవాలని, గ్రామంలో చెరువుల ద్వారా చేపల పెంపకం, కూరగాయలు, ఆకుకూరలను పెంచాలని, నారాయణరావుపేట సమీపంలో ఉన్న వాగు వద్ద పర్యాటకులు స్నానమాచరించి సేద తీర్చుకునేలా ఆ పరిసర ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత గ్రామ పర్యటనకు రెండవ సారి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికి బొకేలను అందించారు.

**-పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి ...**

నారాయణరావుపేట గ్రామ సమీపంలో ఉన్న వాగు వద్ద చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టాలని అనేక మంది గిరిజనులు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కోసం డీడీలు కట్టారని, ఇంతవరకు వారికి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించలేదని వెంటనే త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో అనేకమంది విద్యార్థులు వివిధ వ్యాధుల భారిన పడ్డారని, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో, ఎంపీవో రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో సుకన్య, ఐదు మండలాలకు చెందిన అధికారులు, నారాయణరావుపేట గ్రామపెద్ద కూరం బొర్రయ్య, పలువురు గ్రామస్తులు, ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకము

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహర్షి వాల్మీకి యొక్క సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపే విధంగా ఉంటాయని అన్నారు. వాల్మీకి జీవితం, సాహిత్య సేవలు, సమాజానికి ఎంతో ఆచరణాత్మకమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్కృతి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అన్ని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య ప్రజలకు నైతికత, ధర్మం, మరియు జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఈడీ పేల్చిన మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి..)

ఎర్రంపాడు గ్రామంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసుల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు పోలీసులనే టార్గెట్ చేసుకుని ఎర్రంపాడు ప్రధాన రహదారికి ఐఈడీ బాంబును అమర్చారు. కాగా స్పెషల్ పార్టీ సభ్యుడిలోని ఓ వ్యక్తికి కుటుంబసభ్యులు చనిపోవడంతో మరోకరి సాయంతో ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా మావోలు ఐఈడీ బాంబు పేల్చారు. దీంతో కానిస్టేబుల్‌కు స్వల్పగాయం అయ్యింది. ఐఈడీ పేల్చిన సమయంలో వారు వాహనంపై కొద్ది దూరం వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బాంబు పేలిన సంఘటనకు కొద్ది దూరంలో ఎర్రంపాడు గ్రామంలో ఉన్న పోలీసు బలగాలు తేరుకుని వారి కోసం గాలింపు చర్యలు చేపట్టడంతో మరింత ప్రమాదం తప్పింది.

# పథకాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాధి పొందాలి

**ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



నిరుద్యోగులైన గిరిజన యువకులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో ట్రైకార్ గ్రామీణ రవాణా పథకం కింద అర్హులైన నిరుద్యోగ గిరిజన యువకులకు మంజూరైన టీఏయూ 30 జోష్ బ్లూ వాహనాలు, టాటా ఏసీ ఈ వాహనం పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. ట్రైకార్ గ్రామీణ రవాణా పథకంలో భాగంగా చర్ల మండలంకు చెందిన చుంపల్లి అశోక్, చిక్కాల సంతోష్‌కుమార్‌లకు, ఒక్కొక్కరికి యూనిట్ కాస్ట్ రూ.8,31,045, కాగా సబ్సిడీ కింద రూ.2,88,000 పోను బ్యాంకు రుణం 4,38,280లు అందించారని, బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ రూ.1,05,175, జోష్ బ్లూ బీఎస్ వాహనాలు అందించడం జరిగిందని, అలాగే ములకలపల్లి మండలంకు చెందిన గోడ నరేష్ యూనిటీ కాస్ట్ 6,39,875 కాగా, 2,88,000 సబ్సిడీకు, బెన్ఫిషర్ కంట్రిబ్యూషన్ 1,06,036, బ్యాంకు రుణం 2,45,839 అందించడంతో టాటా ఏసీ ఈ వాహనం కొనుగోలు చేశారని ఆయన అన్నారు. వాహనాలు తీసుకున్న లబ్ధిదారులు వాహనాలు ఖాళీగా ఉంచకుండా మీ గ్రామాలలో సీజన్‌లను బట్టి వడ్లు పత్తి, పాల వ్యాపారాలకు సంబంధించిన రవాణా సౌకర్యం కల్పించుకుని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఇంచార్జ్ ఎస్‌వో భాస్కర్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం ఆదర్శనీయం...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సాధారణ వ్యక్తి స్థాయి నుంచి మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం అందరికి ఆదర్శనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ ఘనంగా నిర్వహించి, వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...రామాయణాన్ని సంస్కృతంలో రచించి, భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి రచనలు నైతిక పరివర్తనను వెల్లడిస్తుందని, ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, సీసీ ఫసియొద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం





కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం ను ఆలయ కమిటి అధ్యక్షులు సూరబాక రాజు,సూరబాక రామ్మూర్తిల ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు.కళ్యాణం ను పురస్కరించుకుని భక్తులు,గ్రామస్తులు భారీగా తరలివచ్చి సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను కూడా నిర్వహించారు. దీంతో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మికవాతావరణం సంతరించుకుంది.కాగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శించిన కోలాట ప్రదర్శనలు,గిరిజన మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పూజారి తాళ్లూరి జనార్దన్ స్వామి,ఆకి హరినాథ్‌బాబు, రంగనాయకమ్మ, మన్యం సీతారామయ్య,సామ వెంకయ్య,మడిగ సందీప్,వరికోల్లు ముత్తయ్య,సుగుణమ్మ,రాసాల గురవమ్మ,అనంత రాములు,పోలెబోయిన శ్రీను,పడిగ రమేష్,అడప రామనాథం,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## మిని అంగన్‌వాడి టీచర్లు ధర్నా



కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త): కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం మిని అంగన్‌వాడి టీచర్లు గురువారం ధర్నా నిర్వహించారు.తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం ప్రాజెక్టు స్థాయి అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి పాపారాణి,ఎస్.నాగమణి సారధ్యంలో డిమాండ్లతో కూడిన మెమోరాండంను సిడిపివో ఎన్.దయామణికి అందజేశారు.అనంతరం పాపారాణి,నాగమణిలు మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం సత్వరమే విడుదల చేయాలని పూర్తి వేతనం చెల్లించే విధంగా ఆర్ధిక శాఖ ట్రెజరీలో అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా హెల్పర్లను నియమించాలని,ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేయాలని కోరారు.లేని యెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సుమిత్ర,లక్ష్మీ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లు చట్టాలు తెలుసుకోవాలి

ఖమ్మం లీగల్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త): ఖమ్మం లీగల్ ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరుపున సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్లు చట్టాలపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.వి.చంద్రశేఖర్‌రావు అన్నారు.గురువారం జరిగిన పారా లీగల్ వాలంటీర్ల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క పౌరుడికి ఏదో ఒక సమస్య ఉంటుందని వారికి సంబంధించి ఎటువంటి సహాయమైన చేయడానికి పారా లీగల్ వాలంటీర్‌లు ముందు ఉండాలని అదే విధంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని లేని యెడల సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత వాలంటీర్‌లదే అని అన్నారు. అలాగే పారా లీగల్ వాలంటీర్లకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు.

## కోయచలకలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

రఘునాథపాలెం, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):



రఘునాథపాలెం మండల పరిధిలోని, కోయచలక గ్రామంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాకారంతో రేలా మల్లమ్మ, బోరిగొర్ల ఎల్లమ్మ, బోరిగొర్ల కళావతి, మాదంశెట్టి కళావతికి ఒక్కొక్కరికి ఒక లక్ష 16రూపాయల చెక్కులను గురువారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూర్ణచంద్రరావు, మండల నాయకులు తాత రఘురాం, రెంటాల ప్రసాద్, మేళ్లచెరువు రాంప్రసాద్, మాదంశెట్టి హనుమంతరావు, గ్రామశాఖ అధ్యక్షులు సీతారాములు, ముత్తయ్య, మాదంశెట్టి సీతారాములు, చెరుకూరి కృష్ణారావు, వెంకటేశ్వర్లు, బలుసు పాటి శేషయ్య, నాగేశ్వరరావు, యేసు, రమేష్, పెంటయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.55 లక్షల సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



మధిర అక్టోబర్ 17, (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2.55 లక్షల చెక్కులను గురువారం లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కిషోర్ మధిరకు చెందిన ఐదుగురు, ఆత్కూర్, దెందుకూరు, కంభంపాడు గ్రామాలకు చెందిన ఒక్కొక్క లబ్దిదారునికి మంజూరైన 2,55,000 ల విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణనాయక్, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, మువ్వ వెంకయ్యబాబు, పత్తేపరపు సంగయ్య, షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, ఎర్రగుంట రమేష్, జింకల కోటేశ్వరావు, నకిరికంటి గోవింద్ పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా అధికారి



మధిర అక్టోబర్ 17, (ప్రభాతవార్త): మధిర డివిజన్‌లో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను గురువారం జిల్లా ఉద్యాన అధికారి యం.వి. మధుసూదన్ పరిశీలించారు. మధిర, ఎర్రుపాలెం, చింతకాని మండలాల్లోని ఆయిల్‌పామ్, బొప్పాయి, డ్రాగన్ పంటలను పరిశీలించి, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎరువుల యాజమాన్యం తదితర విషయాలను రైతులకు వివరించారు. ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని, కొత్తరకం పంటైన డ్రాగన్ ఫ్రూట్ రైతు తోటను పరిశీలించి రైతుకు తగు సూచనలు తెలియజేశారు. ఈ పర్యటనలో మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు రైతులు పిల్లి బోసు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకున్న ఏపీ పోలీసులు


మధిర అక్టోబర్ 17, (ప్రభాతవార్త): మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలో అనిగండ్లపాడు గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 110 క్వాటర్ బాటిళ్లను గురువారం పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ నేతృత్వంలోని సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఆత్మకూరు నాగేంద్రకుమార్ మడుపల్లి గ్రామంలో కొనసాగుతున్న మద్యం దుకాణం నుండి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు అందులో సమాచారం మేరకు కాపు వేసి మద్యం బాటిళ్లతోపాటు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నమని పెనుగంచిప్రోలు ఎస్ఐ తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ములకలపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):



స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు కాబడింది. అదృశ్యమైన వ్యక్తి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కందిమళ్ళ జగదీష్ మణుగూరుకు చెందిన పెద్దోజు సురేష్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న లారీలోనే క్లీనర్‌గా చేసేవాడు. ఈక్రమంలో జూలై 9న సురేష్ ఫోన్‌చేసి క్లీనర్‌గా డ్యూటీకి రమ్మని చెప్పగా జగదీష్ ఇంటినుండి వెళ్ళాడు. 2నెలలు అయినా జగదీష్ ఇంటికి రాకపోవడంతో డ్రైవర్ సురేష్‌కి ఫోన్‌చేసి రాజేశ్వరి అడగ్గా ఎప్పుడో డ్యూటీ దిగి వచ్చాడని చెప్పాడు. లారీ ఓనర్‌కి ఫోన్‌చేసినప్పటికి అక్కడి నుండి సరైన సమాధానం రాలేదు. అప్పటి నుండి నేటి వరకూ జగదీష్ కోసం కుటుంబీకులు అనేక చోట్ల వెతికినా ఎక్కడా దొరకక పోవడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫారెస్ట్ కార్యాలయంలో చోరీ





మధిరరూరల్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త): మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో మధిర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక వైపు ఉన్న ఫారెస్ట్ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఫారెస్ట్ కార్యాలయం తలుపుల తాళాలను దుండగులు పగులగొట్టారు. కార్యాలయంలో ఉన్న బీరువాలను పగులగొట్టినప్పటికీ అందులో సొత్తు దొరక్కపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. బీరువాల్లోని రికార్డులు, రిజిస్ట్రర్లను చిందరవందర పడవేశారు. ఉదయాన్నే కార్యాలయానికి సిబ్బంది వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈమేరకు ఫారెస్ట్ అధికారి మధిర టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యాలయం పరిసరాల్లో పొలాలే ఉండటంతో గుర్తుతెలియని దుండగులు ఈ చోరీకి పాల్పడి ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన లూసీ



కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్ గురువారం జరిగిన వలిమ డిన్నర్‌లో పాల్గొని సయ్యద్ రహీం, తబసుం నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దంపతుల బంధువులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం

- చెరువు సుందరీకరణ, అబివృద్ధికి రూ.8.50 కోట్లు మంజూరు
- ప్రతీ ఎకరానికి పంట నీరు అందిస్తాం
- చేపపిల్లల పంపిణీ

కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:

సింగభూపాలెం చెరువు అభివృద్ధికి, సుందరీకరణ కోసం రూ.8.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రభుత్వం నుంచి వందశాతం ఉచితంగా ఒక లక్ష చేప పిల్లలను వారి చేతుల మీదుగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... సింగభూపాలెం చెరువు కాకతీయుల నాటి పురాతనమైన చెరువని, ఈ చెరువు ఆధారంగా వేలాది మంది రైతులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. సీతారామాసాగర్ నీటి ద్వారా ఈ ప్రాంతంలో 2 వేల ఎకరాలకు , నియోజకవర్గంలో మొత్తం 25 వేల ఎకరాల సాగునీరు అధనంగా అందించడం కోసం కృషి జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో జిల్లాను, కొత్తగూడెం నియోజకవర్గాన్ని వదిలి సీతారామా ప్రాజెక్టు నీళ్లు ఇతర ప్రాంతాలకు వెళ్లనీయమన్నారు. రైతులకు నీటి వసతి చాలా ప్రధానమైందని, రెండు పంటలకు నీరు అందించడం కోసం సీఎం నీటిపారుదల శాఖ ంత్రులతో మాట్లాడి నియోజకవర్గం మొత్తం నీటి సమస్యలు లేకుండా చెరువులు, కాలువల అభివృద్ధి కోసం నిధులు మంజూరు కృషి చేస్తున్నామని, కాలువలు అభివృద్ధి కోసం సుమారు వంద కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లను పిలవడం జరుగుతు ందన్నారు. సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, లక్ష్మీదేవిపల్లి, పంచాయతీలను కార్పోరేషన్లలో విలీనం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని, మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాగసీతారాములు, మండె వీరహన్మంతరావు, మత్స్యశాఖ అధికారి డీడీ ఖదీర్ అహ్మద్, మత్స్యశాఖ అదికారి ఇంతియాజ్, బుచ్చన్న, ఇరిగేషనర్ ఈఈ అర్జున్, డీఈ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ కూచిపూడి నాగరాజు, ఎంపీవో శ్రీనివాస్, ఏవో నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు నిర్వహించే భక్తులకు పోలీసుల విజ్ఞప్తి

పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



పాల్వంచ మండల వ్యాప్తంగా దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులు బతుకమ్మ సంబురాలు నిర్వహించే ఆడపడుచులకు పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసు అదికారుల ఆదేశాల మేరకు పాల్వంచ మండల వ్యాప్తంగా నవరాత్రులను పురస్కరించుకొని వేడుకలు జరుపుకునే భక్తులకు సూచనలు చేశారు. బతుకమ్మ నిమజ్జన సేమయంలో వాగులు, వంకలు, కుంటలు, చెరువులు, పరిసర గోదావరి ప్రాంతాలకు వెళ్లినప్పుడు చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి. దసరా సెలవులు రావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన బందువులకు, వారి పిల్లలకు ఇక్కడి నీటి ఎద్దడి పరిస్థితి తెలివు. కాబట్టి వారి పట్ల ఒకింత జాగ్రత్త వహించడం మంచిది. దసరా ఉత్సవాలు నిర్వహించే కమిటీల ఆధ్వర్యంలో తగు జాగ్రత్తలతో ప్రభుత్వం సూచించిన నిమజ్జన ఘాట్ల వద్దనే నిమజ్జనం జరిగేలా చూసుకోవాలి. ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా చూసుకోవాలి.

## రామగుండంలో థర్మల్‌ప్లాంట్‌ను టీజీజెన్కో మాత్రమే చేపట్టాలి

పాల్వంచ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్‌ను సింగరేణి జాయింట్ వెంచర్ కాకుండా కేవలం టీజీజెన్కో ఆధ్వర్యంలో మాత్రమే కట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్లు, అసోసియేసన్లు కలిసి తెలంగాణ రాష్ట్ర పవర్ ంప్లాయిస్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ సాయిబాబు, వైస్ ఛైర్మన్ ఎంఎ వజీర్‌లు మాట్లాడుతూ... జెన్కోలో నిపుణులైన ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారని, వారిని కాదని కేవలం ప్రైవేట్ వారికి ప్లాంట్లు అప్పజెప్పాలన్న ఉద్దేశంతో రామగుండం ప్లాంట్‌ను సింగరేణి చేత జాయింట్ వెంచర్ అంటున్నారని, ఈ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితిలో టీజీజెన్కో ఉద్యోగులు ఒప్పుకోరని తెలిపారు. రామగుండం ప్లాంట్ కట్టబోయే స్థలం కూడా జెన్కో దేనని సింగరేణితో ఇతర కంపెనీలతో జాయింట్ వెంచర్లు చేయడం జెన్కో మనుగడ ఉండదని అన్నారు. నాయకులు మంగీలాల్, సుధీర్, బ్రహ్మాజీ, మహేష్, గిరిధర్, సీతారాంరెడ్డి, రాజేందర్, మజీద్, రాధాకృష్ణ, కోటేశ్వరరావు, రామారావు, నరసింహారావు, లక్ష్మీ, కీర్తి, పావని, శ్రీపాల్‌రెడ్డి, ఉపేందర్, లక్ష్మణ్, సయ్యద్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు, ఇతర అవసరాలకు ఒకే కార్డు

డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, అక్టోబర్ 04 ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలకు అన్నింటికి ఒకే కార్డ్ కింద తీసుకువస్తూ ప్రతీ ఒక్కరికి ఫ్యామిలి డిజిటల్ కార్డులను అందజేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. మండలంలోని ముత్యాలంపాడు పంచాయతీ జరుగుతున్న సర్వేను జారె, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌లు శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. అన్ని రకాల సంక్షేమ పథకాలకు ఈ కార్డు ఉపయోగ పడుతుందని అన్నారు. రేషన్, ఆరోగ్య, సంక్షేమ పథకాలు అన్నింటిని ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపంలో అందించే విధంగా వీటిని రూపొందించారన్నారు. అంతేకాకుండా లబ్దిదారులు ఎక్కడైనా రాష్ట్రంలో రేషన్, ఆరోగ్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. కార్డు జారీ అయిన అనంతరం ఏ సమయంలోనైనా మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా అవకాశం కల్పించారన్నారు. ఆధార్‌కార్డులాగా యూనిక్ ఐడి నెంబర్ ఉంటుందని అన్నారు. ఒక కుటుంబానికి ఒక యూనిట్‌గా పరిగణించి కుటుంబానికి ఒకే కార్డు కుటుంబ సభ్యులకు ఒక ఐడి నెంబర్ జారీ చేస్తారని, ముగ్గురు లేదా నలుగురు స భ్యులతో ఒక బృందం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని అన్నారు. వీరిపై తహశీల్దార్, ఎంపిడిఓ పర్యవేక్షణ చేస్తారని అన్నారు. కుటుంబంలో మహిళ పేరును హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీగా పరిగణిస్తారని, కుటుంబంలో ఒకరినిక పర్సనల్ ఐడి జారీ చేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో జారె పాల్గొన్నారు.

**కలెక్టర్,ఎమ్మెల్యేలకు డబుల్‌బెడ్‌రూమ్ గృహ వాసుల వినతి:** మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు మా డబుల్ బెడ్ రూమ్ గృహాలు కురుస్తున్నాయని వినతిచేసుకున్నారు. గత ప్రభుత్వం మాకు 20 గృహాలు ఇచ్చారని అవి ప్రస్తుతం పూర్తిగా కురుస్తున్నాయని అన్నారు. సంబంధిత అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ వారి దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుమ, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిఓ లక్ష్మయ్య, ఆర్ఐ భద్రు, ఎఇలు సురేష్ కుమార్, వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పదిరూపాయల బిళ్లలపై అపోహలొద్దు: మేనేజర్ ఈశ్వరరావు

రుద్రంపూర్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



పది రూపాయల బిళ్లలపై అపోహలు వద్దని రుద్రంపూర్ ఎస్‌బీఐ మేనేజర్ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం బ్యాంకు ఆవరణలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం రీజినల్ మేనేజర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు పది రూపాయల కాయిన్స్‌పై ఖాతాదారులకు, వర్తక వ్యాపారులకు, చిరు వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని, చిరువ్యాపారులు కానీ, చిల్లర వ్యాపారులు కానీ పది రూపాయల కాయిన్స్ తీసుకోవవాలని, ఎవరు తిరస్కరించవద్దని, మార్కెట్‌లో కాయిన్స్ చెల్లడం లేదని చెప్పకూడదన్నారు. ఎందుకంటే బ్యాంకులో కాయిన్స్ తీసుకోవడం జరుగుతుందని, దీనిపై ప్రజలు అపోహలు పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న, క్యాషియర్ శశిప్రీతం, అకౌంటెంట్ వరుణ్, సాయి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు


కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:



సింగరేణి వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పోరేషన్ ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం కార్పోరేట్, ఏరియాలోని ఉద్యోగులకు స్థానిక ప్రకాశం స్టేడియంలో ఏరియా స్థాయి కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ మాట్లాడుతూ... కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ స్థాయిలోనే కాకుండా కోలిండియా స్థాయిలో కూడా పతకాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం జరిగిన పోటీల్లో కబడ్డీలో ఏరియా జట్టు విజేతగా నిలిచింది. బాల్‌బ్యాడ్మింటన్‌లో కార్పోరేట్ జట్టు విజేతగా నిలిచింది. వీరిని ఈ నెల 22, 23 తేదీల్లో ఆర్జీ1 ఏరియాలో జరిగే కంపెనీస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నుంచి రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి పీతాంబరరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాస్‌నెట్, కో ఆర్డినేటర్ ఏవీ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన జారె

ములకలపల్లి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మూకమామిడిలో నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శు క్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో గతంలో వచ్చిన సందర్భంలో పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించినా ఇంత వరకూ పనులు పూర్తి కాకుండా పనుల జాప్యం, అసంపూర్తి నిర్మాణాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజుల లోపు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనతో పాటు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులకు ఐటిడిఏ పీవో ఘననివాళి

భద్రాచలం,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఘననివాళులు అర్పించారు. ముందు చిత్రపటాలకు పూలమాల వేసి మౌనం పాటించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి నడయాడిన ప్రదేశంలో పనిచేస్తున్న మనం ఆయన చరిత్రను, రామాయణంగా మలచిన వాల్మీకి జయంతిని భద్రాచలంలో జరుపుకోవడం మనమందరం ఇక్కడ పనిచేయడం ఎంతో అదృష్టమన్నారు.వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మారుమూల ఆదివాసీ గిరిజన గూడెంలలో నివసిస్తున్న గిరిజనుల కోసం, వారికి చెందాల్సిన హక్కులు సాధించుకోవడానికి జల్ జంగిల్ జమీన్ కోసం నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు, అమరజీవి కొమురం భీమ్ అని ఉద్ఘాటించారు. అదేవిధంగా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమురం భీమును స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు మన వంతు సహకారం అందించి వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏవో రాంబాబు, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, అగ్రికల్చర్ భాస్కర్, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, పీవీటీజీ



అధికారి మణిధర్, రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-గిరిజన బీ.ఎడ్ కళాశాలలో**

భద్రాచలం పట్టణంలోని గిరిజన బీ.ఎడ్ కళాశాలలో మన్యం వీరుడు కొమురంభీమ్‌కు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వీరునాయక్ విద్యార్థుల మధ్య ఘననివాళులు అర్పించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కొమురం భీమ్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఆదివాసీల హక్కుల కోసం తన జీవితకాలం పోరాడిన ఆ త్యాగధనుడిని స్మరించుకుంటూ మన గిరిజన బీ.ఎడ్ కళాశాల పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు అభ్యర్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -25 విద్యా సంవత్సరంకు గాను ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు బోధన సిబ్బంది (గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి బీ.రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బంది నియామకం పొందగోరు అభ్యర్థులు పీజీ నందు 55 శాతంతో పాటు నెట్/సెట్/పీహెచ్.డీలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని, అట్టి విద్యా అర్హతలు గల అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. ఖమ్మం రీజియన్, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఉన్న ఖాళీలు తెలుగు 02,ఇంగ్లీష్ 01,కెమిస్ట్రీ 01,జువాలజీ 02, (01పీటీ), కంప్యూటర్ సైన్స్ 2 (1పీటీ), కామర్3, ఎకనామిక్స్ 01, హిస్టరీ 01తో కలిపి 13 ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను నకలు విద్యార్హతల ధృవపత్రాలతో జతపరిచి నేరుగా ఈ నెల 18వ తేదీన 10 గంటల నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం భద్రాచలం నందు కార్యాలయం పని దినాలలో మాత్రమే సమర్పించాలని, ధరఖాస్తు ఫారం ఖరీదు రూ.100లు అని, అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు, డెమో ఆధారంగా ఎంపిక చేయబడునని,



పైన చూపిన ఖాళీల సంఖ్యను తగ్గించుట లేదా, పెంచుటకు ఈ ప్రకటన పూర్తిగా రద్దు చేయడానికి పీవోగా నాకు పూర్తి అధికారం ఉందని, నెట్/సెట్/పీపెాచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన తెలుపుతూ మరింత సమాచారం కొరకు స్ప ందించాలని చరవాణి నెంబర్ 9949723291కు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.

# స్వశక్తితో ఆర్థికాభివృద్ధి చెందడం అభినందనీయం

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :

పై చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకుని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో రూ.9,90వేల సబ్సీడీ మంజూరైన చెక్కును టేకులపల్లి మండలంలోని నిరుద్యోగులైన గిరిజన ఆరుగురు యువకులకు అందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి రూ.16లక్షల వ్యయంతో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకుని, తయారు చేసిన నాప్కిన్‌ను మహిళ గ్రూపుల ద్వారా అమ్మకాలు జరుపుకుని లబ్ధి పొందడం అభినందనీయమన్నారు. ఈ యూనిట్ ఏర్పాటుకు రూ.16లక్షలు కాగా రూ.9,90వేలు సబ్సీడీ, రూ.1,65వేలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణం రూ.4,95,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. నిరుద్యోగులైన గిరిన యువతులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, జేడీఎం హరికృష్ణ, బాణావత్ పుల్లయ్య, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీం వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కొమురం 84వ వర్ధంతిని దుమ్ముగూడెం గ్రామంలో గురువారం ఆదివాసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ములకపాడు గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న కొమురం భీమ్ విగ్రహం వద్ద కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. ఆదివాసీల మనుగడ కోసం స్వతంత్రత ప్రతిపత్తికోసం నైజాం ప్రభుత్వాన్ని తిరుగుబాహుటా ఎగురవేసిన మహావీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురం దామోదర్‌రావు, సోయం కామరాజు, కణితి రాముడు, తునికి కామేష్, నూపా సీతయ్య, సోయం కృష్ణబాబు, కల్లూరి శేఖర్, వెంకటేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిమాపక శాఖ సిబ్బందికి నైపుణ్య శిక్షణ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గోదావరి నదిలో రెండు రోజుల పాటు నిర్వహించే అగ్నిమాపక శాఖ నైపుణ్య శిక్షణ బుధవారం ప్రారంభం అయ్యింది. మొదటి రోజు భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుంచి హాజరైన 35 మంది సిబ్బందికి శిక్షణ అందించారు. కొత్తగా కొనుగోలు చేసిన రియోట్ కంట్రోల్ లైఫ్ సేవింగ్ సిబ్బందికి శిక్షణ అందించారు. కొత్తగా కొనుగోలు చేసిన రిమోట్ కంట్రోల్ లైఫ్ సేవింగ్ బోట్‌పై శిక్షణ, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి పర్యవేక్షించారు. కాగా ముంబయికి చెందిన శ్రీలలిత కంపెనీ ప్రతినిధి మనోజ్ సావన్ ఫైర్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి మాట్లాడుతూ .. భద్రాచలంకు లైఫ్ బోయ్ బోట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని, విపత్తు సమయంలో ఈ పరికరాన్ని ఉపయోగించి ప్రజలను రక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి శిక్షణ ఇస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, ఇల్లందు అగ్నిమాపక శాఖ అధికారులు శ్రీనివాస్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల పీవో హర్షం

భద్రాచలం, ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన రాజని శివ భార్గవి, నీట్ పరీక్ష రాసి ఆలిండియాలో 2,82,756 ర్యాంకు, తెలంగాణ రాష్ట్రంలో 7,145 ర్యాంకు, ఎస్టీ కోటలో 567 ర్యాంకు సాధించి చేవెళ్ళ రంగారెడ్డి జిల్లాలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సంపాదించడం పట్ల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన ఛాంబర్‌లో విద్యార్థిని రాజని శివభార్గవిని అభినందించారు. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన ప్రసాద్, నాగమణి దంపతులకు జన్మించి, మొదటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నీట్ పరీక్ష సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు చదవడానికి ప్రోత్సాహంగా రూ.50వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ ఉన్నారు.

# గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్స్, కుర్చీలు వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి గ్రంథాలయంలో ఫ్యాన్‌లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నటువంటి విషయాన్ని లైబ్రేరియన్ జానీ విషయాన్ని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా కార్యదర్శి సోమశేఖర్‌కు తెలియజేయగా జీవన్ హస్పిటల్ చల్లగుళ్ల నాగేశ్వరరావు ద్వారా రెండు సీలింగ్ ఫ్యాన్‌లు, రెండు స్టడీ చైర్స్‌లను జిల్లా ఔషధ తనిఖీ అధికారి సీ.హెచ్.సంపత్‌కుమార్ చేతులమీదుగా బుధవారం గ్రంథాలయంకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పట్టణ అధ్యక్షుడు రేపాక కేశవ్, సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

## -టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

*మరిపెడ.అక్టోబర్10,ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. గురువారం మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు, ప్రచార కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కళాశాలలు పలు ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక సీతరాంపురం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చట్టసభల్లో ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు కావడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అదేవిధంగా కేజిబివి పాఠశాలలు ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుకగా ఉంటూ వాటి పరిష్కారానికి కృషిచేశారన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏ సమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికే కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్‌తో మాత్రమే జీవితాన్ని కొనసాగిస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకుబ్, కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, గోవర్ధన్, ప్రభాకర్, శ్రీనివాసరావు, యాకయ్య, నాగరాజు, మంగు, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువతకు ఆదర్శమూర్తి సోయాబుల్లాఖాన్

*మరిపెడ,అక్టోబర్17,ప్రభాతవార్త:*

నేటి యువతరానికి ఆదర్శమూర్తిగా కలాం యోధుడు సోయాబుల్లాఖాన్ నిలిచారని మరిపెడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.డి రియాజ్‌పాషా,



టియుడబ్ల్యూజె ఐజెయు అధ్యక్షుడు ఎస్.కె సత్తార్‌పాషా అన్నారు. గురువారం కలాం యొధుడు సోయాబుల్లాఖాన్ 104వ జయంతిని పురస్కరించుకొని స్థానిక విశ్రాంతి భవనంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తూ ఎంతోమంది జర్నలిస్టులకు జీవనోపాధి కల్పించారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మద్య వారధిగా నిలిచేవారే జర్నలిస్టులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు నాయకులు అక్తర్‌పాషా, ప్రెస్‌క్లబ్ మండల ఉపాధ్యక్షుడు బి.నాగేందర్, రాజేష్, గోవర్ధన్, శ్రీను, సతీష్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురంభీం వర్ధంతి వేడుకలు

*బయ్యారం,అక్టోబర్17,ప్రభాతవార్త:*

కొమురంభీం 84వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో కోమురంభీ వర్ధంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ కొమురంభీం జల్, జంగిల్,జమిన్ నినాదంతో ఆదివాసులను ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. వారి ఆశయాలను ఆదర్శప్రాయమని నేటి యువత వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య, రామ్మూర్తి, రాంబాబు, బొమ్మగంటి రాంబాబు, సురేష్, సాయి, వీరభద్రం, రామయ్య, నాగేశ్వర్‌రావు, వీరస్వామి, వెంకటేష్, సారయ్య, బాయమ్మ, స్వరూప, శ్రీను, రామయ్య, సతీష్, బాలరాజు, రాజు, రమేష్, వీరెంకుల్ తదితరులు పాల్గొన్నారు.

## గోండుజాతి ఆణిముత్యం కొమురంభీం

### -ఘనంగా కొమురంభీం వర్ధంతి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్17,ప్రభాతవార్త:*

గోండుజాతి ఆణిముత్యం కోమురంభీం అని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. కోమురంభీం 84వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే నిజాం నవాబు సాగించిన దోపిడి దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ అటవీ సిబ్బంది అరాచకాలను ఎండగట్టేలా 12గుడెంలను ఏకం చేసి పోరాటాన్ని సాగించిన వీరుడని కొనియాడారు. జల్, జంగిల్, జమీన్ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని ఆదివాసిలకు బాసటగా నిలుస్తూ నిత్యం వారి అభివృద్ధికి కృషిచేశాడన్నారు. కోమురంభీం పోరాటాన్ని చూసి నిజాం ప్రభుత్వం దిగొచ్చి జల్, జంగిల్, జమిన్‌పై హక్కులు కల్పించాయని నేటి ప్రభుత్వాలు ఈ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. పొడుచేసుకుంటున్న ప్రతి ఆదివాసి కుటుంబానికి హక్కు పత్రాలు అందించాలని ఆదివాసిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉడ్డెల రామ్మూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## జగన్నాథపురం స్కూల్‌కు టీచర్ కేటాయింపు

*ములకలపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని జగన్నాధపురం ఎంపిపిఎస్ పాఠశాలలకు నూతన టీచర్ కేటాయించబడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో మండలానికి కేటాయించబడిన ఉపాధ్యాయులు విధుల్లో చేరుతున్నారు. ఈ క్రమంలో జగన్నాధపురం పాఠశాలకు 2024 డిఎస్సిలో టీచర్ పోస్ట్ సాధించిన రామవరం గ్రామానికి చెందిన వి నాగలక్ష్మి గురువారం పాఠశాలలో హెచ్ఎం తానం వంసతకు జాయినింగ్ లెటర్ అందజేసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా హెచ్ఎం వసంత మాట్లాడుతూ పాఠశాలలో ప్రస్తుతం 42 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారని ఇప్పటి వరకూ తనతో పాటు మరో ఉపాధ్యాయులు రామకృష్ణ ఉండేవారని అన్నారు. నూతన పోస్టింగ్‌లలో మన పాఠశాలకు కూడా ఒక టీచర్ కేటాయించిన నేపథ్యంలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యాబోధన జరుగుతుందని కావున ఈ ప్రాంతంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని, ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేపు న్యాయవాదులకు న్యాయ విజ్ఞాన తరగతులు

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:*

అఖిల భారత న్యాయవాదుల సంఘం ఐలూ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన కొత్తగూడెం బార్ సౌజన్యంతో బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయ విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ విత్ రిఫరెన్స్ టూ న్యూ మేజర్ యాక్ట్స్‌పై ప్రముఖ న్యాయవాది సీవీఎల్ఎన్ మూర్తి, మద్యాహ్నం 2 గంటలకు మహిళా చట్టాలపై వావిలాల ఆశయ బోధిస్తారు. తెలంగాణ బార్ కౌన్సిలర్ మెంబర్ కొల్లి సత్యనారాయణ పాల్గొని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉపన్యసిస్తారు. మద్యాహ్నం లంచ్, సాయంత్రం 4 గంటలకు స్నాక్స్ ఏర్పాటు చేయబడినది. జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు, దమ్మపేట బార్ అసోసియేషన్ల పరిధిలోని న్యాయవాదులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టరేట్‌లో వాల్మీకి జయంతి వేడుకలు

*మహబూబాబాద్,అక్టోబర్17,ప్రభాతవార్త:*

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్‌లో గురువారం మహర్శి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిడి గ్రౌండ్ వాటర్ వి.సురేష్, డిఎఫ్ఓ వీరన్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*మరిపెడ,అక్టోబర్17,ప్రభాతవార్త:*

గుడుంబా తయారుచేసినా, విక్రయించినా వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై సతీష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గాలివారిగూడెం శివారు టిలావతి తండాలో మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకొని బాద్యులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా మంచి మార్గాలను ఎంచుకొన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. గుడుంబా రక్కసికి బానిసై తమ నిండు

# అంగన్‌వాడీలకు పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి



*మధిరరూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*
రాష్ట్రంలో మినీ నుంచి మెయిన్ అయిన నాలుగువేలమంది అంగన్‌వాడీ టీచర్లకు ఐదునెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, పూర్తి వేతనం చెల్లించేవిధంగా ఆర్థికశాఖ ట్రెజరీలో అప్డేట్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు పాపినేని రాంనర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం ఈమేరకు ఐసీడీఎస్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా నాలుగువేలమంది మినీ అంగన్‌వాడీ టీచర్లను ఈ ఏడాది జనవరి 1నుంచి మెయిన్ అంగన్‌వాడీ టీచర్స్‌గా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు, సెప్టెంబరుకు సంబంధించి ఐదునెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు ఐసీడీఎస్ అధికారులకు, మంత్రికి వినతిపత్రాలు ఇచ్చినా నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్లను కూడా నియమించాలని ఇద్దరి పని ఒక్కరే చేయడం వల్ల తీవ్రమైన పనిభారంతో అంగన్‌వాడీ ఉద్యోగులు కునారిల్లుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, హెల్పర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్రాణపు మధు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా మద్దాల ప్రభాకర్

*ఎర్రుపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



సీపీఎం పార్టీ 9వ మండల మహాసభను ఎర్రుపాలెంలోని శుభమస్తు పంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దాల ప్రభాకర్‌ను మండల కమిటీ సభ్యులు ఎర్రుపాలెం మండల నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ సభ్యులుగా దివ్వెల వీరయ్య, గామాసు జోగయ్య, నల్లమోతు హన్మంతరావు, మేడగాని తిరుపతిరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగ్గుర్తి సంజీవరావు, తోట సాంబశివరావు, షేక్.నాగూల్‌మీరా, నాగులవంచ వెంకటరామయ్య, షేక్.లాలా, జార్జిటేషన్, పెసరమల్లి ఈమెలమ్మ, రామిశెట్టి సురేష్, మద్దాల ప్రభాకర్, దూదిగం బసవయ్యతోపాటు మరో 15మందిని ఎన్నుకున్నారు.

## బదిలీ అయిన విద్యుత్ ఉద్యోగులకు సన్మానం



*ఎర్రుపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*
మామునూరు సెక్షన్ ఏఈగా పనిచేసిన ఆర్.శ్రీనివాసరావు సాధారణ బదిలీల్లో భాగంగా ఖమ్మం ఇండోర్‌కు బదిలీ అయ్యారు. అలాగే సెక్షన్ లైన్‌ఇన్‌స్పెక్టర్ వి.మాధవరెడ్డి మధిర సెక్షన్ మడుపల్లికి బదిలీ అయ్యారు. గురువారం సెక్షన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, లైన్‌ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డిని విద్యుత్ ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎర్రుపాలెం సెక్షన్ నుంచి విడిపోయి మామునూరు నూతన సెక్షన్‌గా ఏర్పడిన తర్వాత ఏఈగా వచ్చిన శ్రీనివాసరావు వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నిరంతర విద్యుత్ సరఫరా అందించటం జరిగిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



*మధిరరూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. మధిరతోపాటు ఆత్కూరు, దెందుకూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన బాధితులు పలు హాస్పిటళ్లలో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2.55లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు బాణావత్ వెంకటరమణనాయక్, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, మువ్వా వెంకయ్యబాబు, పత్తేపరపు సంగయ్య, జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ, యర్రగుంట రమేష్, జింకల కోటేశ్వరరావు, నకిరికంటి గోవింద్, పగిడిపల్లి డేవిడ్, లక్ష్మారెడ్డి, బొల్లెపోగు సత్యానందం, శ్రీపాలశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మధిర బాలోత్సవ్-2024 బ్రోచర్ల ఆవిష్కరణ



*మధిరరూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*
నవంబరు 15, 16తేదీల్లో రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 27వ జాతీయ మధిర బాలోత్సవ్-2024 బ్రోచర్లను గురువారం పద్మావతి శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, బాబ్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్యాణమండపం అధ్యక్షుడు కల్యాణం పుల్లారావు, సెక్రటరీ నాగిరెడ్డి, గుండేల ముత్తయ్య, నర్సింహారావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్, గడ్డం సుబ్బారావు, శ్రీనివాసుఅనంతచార్యులు, వీరారెడ్డి, చీదిరాల సత్యనారాయణ పాల్గొన్నారు. నవంబరు 15,16వతేదీల్లో మధిర బంజారాకాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. 15వతేదీన ఉదయం పదిగంటలకు శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు ఉంటాయని, 16వతేదీన నీతిపద్యాలు, నీసత్తా చాటుకో, ఏకపాత్రలు, ఉపన్యాసం, దేశభక్తి గీతాలు, సాయంత్రం 5గంటలకు విచిత్ర వేషాలు ఉంటాయని తెలిపారు. ఎంట్రీఫారాలను పదోతేదీలోపు కళాపరిషత్ సెక్రటరీ బ్లాబ్లా, మధిర, ఖమ్మంజిల్లాకు పంపాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్‌నెంబర్ 9440675787లో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

*మధిరరూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*
ఆదికవి శ్రీరామాయణాన్ని మహాకావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్ధేశించిన మహోన్నతమైన వ్యక్తి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం మండల పరిధిలోని ఆత్కూరు, మడుపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆత్కూరులో వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మీనుగు చైతన్య, అంకె అప్పారావు, మీనుగు శంకర్, పిక్కిలి పుల్లయ్య, మీనుగు స్వామి, మల్లా రంగా, వెంకటయ్య, నాగయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే మడుపల్లి గ్రామంలోని గ్రంథాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి లైబ్రరీ ఇన్‌చార్జ్ బి.నాగలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలరావు, రామారావు, నర్సింహారావు, వాల్మీకి, నల్లబోతుల కృష్ణ, గుండాల సత్యనారాయణ, వేల్పుల వెంకటేశులు, లైబ్రరీ సిబ్బంది కంభం విజయ్‌కుమార్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

*బోనకల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయుల పరిచయ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీలో మినిమం టైం స్కేల్ వెంటనే వర్తింపచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి హెల్త్‌కార్డు మంజూరు చేయాలని, కేర్ టేకర్సు నియమించాలని, జీత భత్యాలు సకాలంలో వారి ఖాతాలో జమ అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ఉపాధ్యాయులు రాణి, లావణ్య, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గేదే మృతి

*బోనకల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త*




విద్యుత్ షాక్ వల్ల గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని నారాయణపురంలో చోటు చేసుకుంది. గురువారం నారాయణపురం గ్రామానికి చెందిన నంబూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన సూడిగేదే పొలంలో మేతకు వెళ్లిన సమయంలో వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్‌కు తగిలి షాక్ గురై మృతి చెందింది. గేదే విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని, రైతును ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*బోనకల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త*
మండలంలోని పలు గ్రామాలకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి గురువారం చెక్కులు అందజేశారు. తూటికుంట్లకు చెందిన ఎం.చిట్టిబాబుకు, ముష్టికుంట్లకు చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి.లక్ష్మికి, చిన్నబీరవల్లికి చెందిన విమలమ్మలకు ఈ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావ్, వెంకటేశ్వర్లు, యేహాన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

*మధిరరూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు ప్రాథమిక పాఠశాలలో 9సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో ఖమ్మం వెళ్తున్న రాయబారపు రమేష్, చందనను గురువారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పింగళి శిరీష మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించారని, పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. అలాగే పాఠశాలకు కొత్తగా నియమితులైన ఉపాధ్యాయుడు ఎన్.గోపిచంద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, సుధాకర్, శిరం వెంకటేశ్వర్లు, మద్దాల ప్రభాకర్, శ్రీను, లింగపోగు ఉష, శిరం మాలతి, కాజా, కాశిబోయిన ద్రౌపతి, మరియమ్మ పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తొలగించని పంచాయతీ అధికారులు

**చెత్తా చెదారంతో నివాసీయుల ఇబ్బంధులు**

**ఖాళీ స్థలాలను శుభ్రం చేయని యజమానులు**

**నిత్యం విషసర్పాలతో భయాందోళనలో నివాసీయులు**

**దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 17 ప్రభాతవార్త**

నివాసాలు ఉంటున్న ఇండ్ల ప్రక్కన శిధిలావస్థలో ఉన్న పాడుపడిన ఇండ్లను తొలగించాలని సంబంధిత పంచాయితీ అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాధులు చేసినప్పటికీ కనీసం పట్టించుకోక పోవడంతో చుట్టూ దోమలు, విష సర్పాలు సంచరిస్తున్నాయి. ఎటునుండి ఎప్పుడు ఏ ప్రమాదం పొంచివుంటుందో తెలియని పరిస్థితిలో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. అసలే ప్రజా పాలకులు లేకపోవడంతో పంచాయితీ లో పట్టించుకునే వారే కరువయ్యారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి నిదర్శనంగా గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయి ఎక్కడ వీధులు అక్కడే చెత్తతో దర్శనమిస్తున్నాయి. ఇక మురికి కాలువల పరిస్థితి చెప్పనవసరం లేదు. ముఖ్యంగా ఇండ్ల మధ్యల్లో ఉన్న శిధిలావస్థల ఇండ్లను తొలగించడం గానీ లేదా, ఆ ఇంటి యజమానులకు నోటీసులు పంపించి




చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించుకోమని అధికారికంగా తెలియజేయడం గానీ సంబంధిత అధికారులు చేయడం లేదని గ్రామంలోని కొందరు బాధితులు వాపోతున్నారు. అందువల్ల ఖాళీగా ఉన్న ఇండ్ల స్థలాల్లో విపరీతంగా చెత్త పెరగడంతో విషపర్పాలు చేరుతున్నాయి. జనసంచారం లేనందున అవి చిన్నగా నివాసాలమద్యలోకి వస్తున్నాయని నివాసీయులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా బుధవారం ఓ ఇంట్లోకి పట్టపగలే గోధుమ త్రాచుపాము వచ్చిందని ఓ ఇంటియజమాని ఆవేధన చెందారు. పాడుపడిన ఇండ్లలో పాములు నివాసాలు ఉంటూ అర్ధరాత్రో, అపరాత్రో ఇండ్లలోకి చేరితే ,దాని వలన ప్రాణ నష్టం సంభవిస్తే భాద్యులెవరని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఎక్కువుగా జనసంచారం చేస్తున్న ప్రదేశాలలో అవసరం లేనప్పటికీ అవసరమైన ప్రదేశాలలో నైనా పంచాయితీ సిబ్బంధిచేత శుభ్రం చేయించాల్సిన భాద్యత లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పంచాయితీలో పాలకులు లేక





పోవడంతో ఎప్పుడు ఎవరు ఉంటారో, ఉండరో తెలియడంలేదని, సిబ్బంది చేత పనులు సక్రమంగా చేయించడంలో అధికారులు పూర్తిగా జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులు కూడా దమ్మపేట మేజర్ పంచాయతీ పై శ్రద్ధ చూపడం లేదని, నిధులు, ఖర్చులు, జమలు వంటి లెక్కల సైతం ఆడిట్ లు జరిగినా ఎవరూ కూడా అధికారులు చూసీ చూడనట్లు ఉదాసీనత వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతస్థాయి జిల్లా అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్ ఆమోదించినా కదలని పనులు..

**- మున్సిపల్ కమిషనర్ లెటర్ ఇచ్చినా అడ్డుపడుతున్న వైనం**

**- అధికారులు చెప్పినా కానీ సింగరేణి ఎందుకు నో అంటోంది..?**

**- కొందరు నాయకుల ప్రోద్బలంతోనే పనులను అడ్డుకుంటున్న సింగరేణి అధికారులు**

**- మినరల్ వాటర్ ప్లాంట్ కోసం మూడోరోజు నిరసన దీక్ష**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

ఇది కేవలం ఒకరికి ఉపయోగపడే పని కాదు... ఒకరి స్వార్థం కోసం నిర్మించేది కాదు. వార్డు ప్రజలందరి శ్రేయస్సు కోసం.. వారికి మినరల్ వాటర్‌ను అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన పనులు.. అయితే కొంతమంది రాజకీయ నాయకుల ప్రోద్భలంతో సింగరేణి అధికారులు నిలిపివేశారు. ఇందుకు సంబంధించి కలెక్టర్ నుంచి కూడా అనుమతులు వచ్చినా కానీ పనులు మాత్రం ముందుకు కదలడం లేదు. మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో నిర్మాణ దశలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆధ్వర్యంలో మహిళలు, స్థానికులు చేపడుతున్న నిరవధిక దీక్ష కొనసాగుతోంది. అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా కానీ సింగరేణి అధికారులు ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన డీఎంఎఫ్ నిధులను కేటాయించినా కానీ కొంతమంది అడ్డుకుంటున్నారు. దీంతో వార్డు ప్రజలు స్వచ్ఛమైన తాగునీటి కోసం తండ్లాడుతున్నారు. సింగరేణి అధికారుల తీరును స్థానికులు




ఎండగడుతున్నారు.,

**– కలెక్టర్ ఆమోదించినా కదలని పనులు..**

మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కూలీలైన్‌లో నిర్మిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు ఎలాంటి అభ్యంతరాలు లేవు అంటూ స్వయంగా జిల్లా కలెక్టర్ లెటర్ ఇచ్చారు., కొత్తగూడెం కమిషనర్ కూడా ఈ పనులు చేయవచ్చని లెటర్ ఇచ్చారు. ఇది మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. అయినా కానీ సింగరేణి అధికారులు అడ్డుకుంటున్నారు. ఎందుకో ఏమో తెలియదు కానీ జిల్లా కలెక్టర్ స్వయంగా చెప్పినా కానీ తమ తీరు మార్చుకోవడం లేదు. రెండు మూడు రోజుల్లో సింగరేణి డైరెక్టర్ (పా)తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరిస్తామని జీఎం ఎస్టేట్ చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంటే కలెక్టర్ మాటను కూడా లెక్కచేయకుండా తమకు నచ్చినట్లుగా సింగరేణి ఎస్టేట్ అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇది పది మందికి ఉపయోగపడే పని అని, ఏ ఒక్కరికి సంబంధించింది కాదని, మాకు శుద్ధమైన నీటిని అందిస్తారని ఆశ పడుతుందే అందుకు సంబంధించి నిధులు విడుదలై పనులు సగంలో నిలిపివేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– మినరల్ వాటర్ ప్లాంట్ కోసం కొనసాగుతున్న నిరసన దీక్ష**

వార్డు ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే కొంత మంది అడ్డుపడుతున్నారని, కావాలనే పనులను అడ్డుకొని జరగనీయడం లేదని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలకు వాటర్ ప్లాంట్ నిర్మాణంతో తాగునీరు అందించాలనే ఆలోచనకు అడ్డుకోవడం అమానుషమని మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి అన్నారు. గత మూడు రోజులుగా వార్డు ప్రజలతో కలిసి ఆమె నిరసన దీక్ష చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో నిర్మాణం చేపడుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణం సింగరేణి, మున్సిపల్ అధికారులు అడ్డుకున్న తీరును తీవ్రంగా తప్పుబట్టారు. వెంటనే అనుమతి ఇవ్వాలని వార్డు కౌన్సిలర్ డిమాండ్ చేశారు. వాటర్ ప్లాంట్ నిర్మాణం గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన నాటి నుంచి కొంత మంది దీనిపై సింగరేణి అధికారులకు ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. విషయ అవగాహన లేకుండా సింగరేణి రక్షణ సిబ్బంది అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అనుదీప్ వాటప్ ప్లాంట్ నిర్మాణానికి డీఎంఎఫ్ నిధులు కేటాయించారని, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొంత నిధులు అందజేశారని మొత్తం రూ.15 లక్షల వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ నిధులతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పూనుకుంటే అడ్డుకుంటున్నారని వాపోయారు. ఎవరూ పట్టించుకోకపోతే మేం సొంత డబ్బులతోనే నిర్మించుకుంటామని చెప్పారు. ఈ గొడవలు వల్ల పుణ్యకాలం కాస్తా అయిపోతుందని, అధికారులు ముందుకు రాకపోతే మా సొంత డబ్బులతోనే నిర్మించుకొని ప్రజలకు తాగునీటిని అందజేస్తామన్నారు. కలెక్టర్ కూడా లెటర్ ఇచ్చినా కానీ ఎందుకు పనులు ఆపుతున్నారని, దీని వెనుక ఎవరున్నారని ప్రశ్నించారు. వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో ఉన్న ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, ఫోటోగ్రఫీ, అదే విధంగా షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21వ తేదీన సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ పోటీలకు విద్యార్థులతో పాటు యువ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవలి కాలంలో తీసిన 3 ఫోటోలు, తక్కువ నిడివి గల షార్ట్‌ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిలిమ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్, ఫోటోలను పోలీస్ పీఆర్‌వోకు అందజేయాలని అన్నారు.

**– ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు**

1. మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు
2. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన
3. ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ
4. ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు
5. సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్
6. మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుంచి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిలిమ్ మాత్రమే పంపించాల్సి ఉంటుందని, ఈ నెల 20వ తేదీ లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పీఆర్‌వో సెక్షన్‌లో ఇవ్వాల్సి ఉంటుందని మరిన్ని వివరాల కోసం 8712682121 నంబర్ ద్వారా పీఆర్‌వోను సంప్రదించాలని చెప్పారు.

## విద్యుత్‌శాఖ ఎడిఇగా వెంకటరత్నం

**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట ఎన్‌పిడిసిఎల్ ఎడిఇగా వి వెంకటరత్నం గురువారం విధుల్లో చేరారు. విద్యుత్‌శాఖలో జరిగిన బదిలీల్లో భాగంగా కొత్తగూడెం సెక్షన్ ఆఫీస్‌లో ఎడిఇగా చేస్తున్న ఆయన బదిలీపై అశ్వారావుపేట వచ్చారు. అదే విధంగా అశ్వారావుపేట లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గంట వెంకటేశ్వరావు నాగుపల్లి బదిలీ అయ్యారు. వినాయకపురం లైన్‌మెన్ చంద్రశేఖర్ అచ్యుతాపురంకు బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా దమ్మపేట టౌన్ లైన్‌మెన్ రామ్‌కుమార్ అశ్వారావుపేట టౌన్ లైన్‌మెన్‌గా వచ్చారు. దమ్మపేట లైన్ ఇన్‌స్పెక్టర్ తాటి ప్రసాద్ వినాయకపురం లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా మండలానికి వచ్చారు. నాగుపల్లిలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా చేస్తున్న చక్రధర్‌రావు అశ్వారావుపేట లైన్ ఇన్‌స్పెక్టర్గఆ బదిలీపై రాగా గురువారం విధుల్లో చేరారు.

# నగరంలో వాక్‌వేలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
నగరంలో ఎన్ఎస్‌పిలో ఏర్పాటు చేసినటువంటి వాక్‌వేలను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం సందర్శించారు. అనంతరం అక్కడ ఇంచార్జితో మాట్లాడుతూ వాక్‌వేని ఉదయం ఏ సమయం నుంచి ఏ సమయం వరకు ఓపెన్ చేసి ఉంచుతున్నారు. సాయంత్రం ఏ సమయంలో ఓపెన్ చేసి ఉంచుతున్నారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. రోజు వాకింగ్ చేయడానికి వాకర్స్ వస్తున్నారా లేదీ అడిగి తెలుసుకున్నారు. వాక్‌వే ఇరువైపులా వేసినటువంటి కంచెని తొలగిస్తూ లోపల చెత్త చెదారం వేస్తున్నారని కంచెను ఎన్నిసార్లు వేసిన తొలగిస్తున్నారని వారు కమీషనర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అట్టి ప్రదేశంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ సారి ఎవరైనా కంచెను తొలగిస్తే కఠిన చర్యలు తీసుకునేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. తదనంతరం ఖానాపురం చెరువు దగ్గర ఉన్నటువంటి వాక్‌వేను సందర్శించడం



జరిగింది. మొక్కలు బ్రతకటానికి తీసుకుంటున్నటువంటి చర్యల గురించి అక్కడ పనిచేస్తున్నటువంటి వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. వేసినటువంటి మొక్కల్లో పిచ్చి గడ్డి మొలిస్తే అది వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పడం జరిగింది. తదనంతరం మొత్తం పార్కుల్లో పనిచేసి వర్కర్స్ ఎంతమంది రోజు ఎక్కడ ఎక్కడ పని చేస్తున్నారు ఎక్కడ ఎంత మంది పనిచేస్తున్నారనేది ఎంతమంది రాలేదు అనే అటెండెన్స్ రోజువారిగా కమీషనర్‌కు పంపాలన్నారు. ఏ పార్కులో ఎన్ని రోజులు పనిచేస్తున్నారు. ఒక్కో పార్క్ మొత్తం శుభ్రపర్చడానికి పిచ్చి మొక్కలను తొలగించడానికి ఎన్ని రోజులు టైం పడుతుంది అనేది అధికారులు అడగడం జరిగింది. పార్కులో పనిచేసే వర్కర్స్ అందరితో దగ్గరుండి పనిచేయించాలని పార్క్ ఇంచార్జిలను ఆదేశించడం జరిగింది. లకారం ట్యాంక్‌బండ్, మినీ లకారం ట్యాంక్‌బండ్లు పరిశీలించి అక్కడ వాటర్ ఎక్కడ నుంచి వస్తున్నాయి. ఇక్కడి నుంచి ఏ ప్రదేశాలకి వాటర్ సప్లయి చేస్తున్నారు అనేది ఇంజనీరింగ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. లకారం, మినీ లకారంకి ఎక్కువ మంది వాకర్స్ వస్తున్నందున ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రంగా ఉంచాలని తెలిపారు.

# కేటీఆర్‌కు మతి భ్రమించింది

- ప్రభుత్వంపై తప్పడు ఆరోపణలు చేస్తే సహించం
- ప్రజాశ్రేయస్సే ప్రథమ కర్తవ్యం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి
- మీడియా చిట్‌చాట్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:
నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గురువారం మీడియాతో చిట్‌చాట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేటీఆర్ మానసిక పరిస్థితి సరిగాలేదని, ఆయన అధికార అహంకారం, డ్రగ్స్ నుండి బయటపడటానికి విత్‌డ్రాల్‌తో ఇబ్బంది పడుతున్నారని, డ్రగ్స్ ఉపయోగం కోసమే కేటీఆర్ అమెరికా పర్యటనకు వెళ్లారని వారు విమర్శించారు. నాడు మా ముఖ్యమంత్రి మిమ్మలని వైట్ చాలెంజ్‌కి సవాల్ చేస్తే ఎందుకు రాలేదన్నారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వానికి బుడిబుడి అడుగులేస్తోంది ఇప్పుడే బారసాల అయింది అని చెప్పిన మీరు 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలు చేసే కేటీఆర్ పదేళ్ల మీ పాలన తాలూకు ఆర్థిక విధ్వంసం నుండి రాష్ట్రాన్ని బయటవేయడానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చాకనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది మీకు కనిపించడం లేదా..? మహిళలకి ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్, పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కనిపించడం లేదా..? నిరుద్యోగులకు అనేక ఉద్యోగాలు చేపట్టడం జరుగుతుందని మీ కాలంలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించలేదని వారు తెలిపారు. మొన్ననే 11వేల ఉపాధ్యాయ



నియమాకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. కేసుల గురించి కొంత మంది నాయకులు మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో బయటకు రావడానికి ప్రజలు భయపడ్డారని, మీరు అనేక మంది మీద అక్రమ కేసులు పెట్టిన చరిత్ర మీదన్నారు. మా ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఒక్క అక్రమ కేసు కూడా నమోదు కాలేదన్నారు. ఈ చిట్ చాట్‌లో మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం పది నెలలు అయ్యిందని, ఈ పది నెలల కాలంలోనే ప్రజలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం చేసిన అప్పుల క్రింద 56వేల కోట్లు అప్పు తీర్చడమే కాకుండా సమాంతరంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందన్నారు. కేసీఆర్ మాత్రం బయటకు రావటం లేదని, కేటీఆర్, హరీష్‌లు మాత్రం ప్రభుత్వం మీద పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ఢిల్లీలో మోడీ కాళ్లకి మొక్కి ఎఫ్ఆర్‌బిఎమ్ పరిధి దాటి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వీరు నేడు ప్రజారంజకంగా సాగుతున్న పాలన మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం మేము ఖమ్మంలో ఒక బంక్ ముందు పెరిగిన పెట్రోల్ డిజిల్ ధరలకు నిరసనగా బంక్ ముందు ధర్నా చేస్తే నాటి సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మీద నా మీద జిల్లా అధ్యక్షులు మీద కేసులు పెట్టిన మీరు కేసుల గురించి చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఎవరి మీద అక్రమ కేసులు నమోదు కాలేదన్నారు. ఇకనైనా కేటీఆర్, కేసీఆర్, హరీష్‌లు బుద్ధిమార్చుకొని ప్రభుత్వానికి సహాయంగా ఉంటూ నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశంలో మరే ప్రభుత్వం ఇవ్వని విధంగా నెలరోజుల్లోనే రైతులకు 18వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. మరో 13వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, కొన్ని కారణాల వలన రుణమాఫీ ఆలస్యం అవుతుంది కానీ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చిత్తశుద్ధిగా ఉందన్నారు. 18వేల కోట్లు చేసాం మరో 13వేల కోట్లు చేస్తాం అని స్పష్టంగా చెపుతుందన్నారు. గతంలో వరదలు వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే వరద సహాయం ప్రకటించేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 16వేలిందన్నారు. వీరిలో కూడా కొన్ని టెక్నికల్ ప్రాబ్లం వలన ఆగినవి ఇవి కూడా త్వరలో వేస్తాం అని చెపుతున్నామని అన్నారు. నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల కోసం రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో అందరికీ రుణమాఫీ అందుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే రైతు భరోసా లేట్ అయ్యిందని, త్వరలోనే పెంచి రైతు భరోసా ప్రభుత్వం వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్బుల్ రషీద్, నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు హార్వెస్ట్ విద్యార్థులు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
గణితశాస్త్రంలో విద్యార్థులకు నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు ప్రతిష్ఠాత్మక గణిత ఒలింపియాడ్ పరీక్ష రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు తమ విద్యార్థినీ, విద్యార్థులు ఎంపికయ్యారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సెప్టెంబర్ 8న ఖమ్మంలో నిర్వహించిన ప్రైమరీ రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలో పోటీ పడగా ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఖమ్మం జిల్లా నుండి విద్యార్థులు తదుపరి పరీక్షకు ఎంపికైన ఏకైక పాఠశాలగా తమ విద్యార్థులు నిలిచారన్నారు. నవంబర్ 3వ తారీఖున జరగబోయే రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షకు తమ విద్యార్థులు టి.శ్రీజిత్, ఎన్.రుష్యేంద్రమణి, కె.రుషిత్, సాయి అక్షిత్‌లు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గురువారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో కూడా మంచి విజయాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి ఫౌండేషన్ ఇంచార్జ్ జి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# కేయూ దూర విద్య ప్రవేశాలకు గడువు పొడిగింపు

ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:
కాకతీయ యూనివర్శిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఈనెల 30వ తేది వరకు పొడిగించినట్లు స్థానిక యూనివర్శిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ గోపి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ, బీకాం జనరల్ కంప్యూటర్స్, బిబిఏ, బిఎస్‌సి మ్యాథ్స్, బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పిజి కోర్సులో ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎంకామ్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎన్విరాన్‌మెంట్ సైన్స్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డిప్లమోలతో పాటు మొత్తం 43 కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్ ఆఫ్‌లైన్‌లో వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు, అర్హతలు తదితర వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 9849250633, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్ ఎస్‌డిఎల్‌సి ఈ కేయూ, కోఇన్‌లో సంప్రదించాలని గోపి తెలిపారు. యుజిసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనివర్శిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

## కొమురం భీం పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలి

### ఆదివాసీలంతా ఐక్యంగా ఉండాలి: పాయం



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :
మన్యం వీరుడు ఆదివాసీలు ముద్దు బిడ్డ కొమురం భీం పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని ఆదివాసీలంతా ఐకమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో కొమురం భీం వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమురం భీం అశయాలు జల్ జంగల్ జమీన్ అనే నినాదం కోసం భవిష్యత్తులో ఆదివాసీలంతా పోరాటం చేయాలని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు కొమురం భీంను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. కొమురం భీం వర్ధంతిసందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆదివాసీ సంఘాల నాయకులకు, ఆదివాసీల కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ కొమురం భీం విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీచర్స్ ఓటు నమోదు చేసుకోవాలి

### మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17



:ఖమ్మం-నల్గొండ-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ టీచర్స్ (సెకండరీ హై స్కూల్ స్థాయి టీచర్స్) విధిగా తమ ఓటును ఫారం-19 ద్వారా నమోదు చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్, ఏఈఆర్వో వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. తప్పని సరిగా అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కూరగాయలు నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయాలి

### తహసీల్దార్‌కు సామాజిక కార్యకర్త బాబురావు వినతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :



మణుగూరులో ఆకాశానంటుతున్న కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు అదుపుచేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే బాబురావు గురువారం స్థానిక తహసీల్దార్ వి.రాఘవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మణుగూరులో కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయని వాటి ధరలు అదుపు చేయాలని నకిలీ నిత్యవసర వస్తువులపై నిఘా పెట్టాలని, సిండికేట్‌గా మారి కూరగాయలను అధిక రేట్లకు అమ్ముతున్న కూరగాయల వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎంఈవోకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 :
మణుగూరు ఎంఈవోగా విధులు నిర్వహించిన వీరస్వామి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గురువారం ఎంఈవో కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. మణుగూరు నూతన ఎంఈవో స్వర్ణజ్యోతి ఆధ్వర్యంలో ఎంఆర్సీ స్టాఫ్ ఎంఈవో వీరస్వామిని పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సీ స్టాఫ్ రవీందర్, లక్ష్మణ్, కవిత, విజయలక్ష్మీ, నాగశ్రీ, శ్యాంనాయక్, సుజాత, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ

కరకగూడెం,ప్రభాతవార్త:




మండల పరిధిలోని రేగళ్ల మండల పరిషత్ పాఠశాలలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లి ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్. రూప్లానాయక్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ మోహన్‌బాబు చేతుల మీదుగా 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫౌండేషన్ వారు సరఫరా చేసిన నోట్ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎమ్ బి వీరన్న, ఉపాధ్యాయులు టి సుజాత, శంకర్, అంగన్‌వాడీ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు..

## నెల్లిపాక సొసైటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి



అశ్వాపురం, అక్టోబర్17, ప్రభాతవార్త.
మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి సంఘ సభ్యులు, రైతులందరూ సహకరించాలని సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి కోరారు. గురువారం సంఘం మహాజనసభ మొండికుంటలోని సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన జమ ఖర్చులు సమావేశంలో తెలియజేశారు. సంఘం ద్వారా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎజెండా అంశాలను చర్చించి ఆమోదించారు. సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర, బోనస్ పొందాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు కమటం సురేష్, పాలకవర్గ సభ్యులు, మాజీ సంఘం అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు, సంఘసభ్యులు, రైతులు, సంఘం సీఈఓ వెంకట్, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్17 :
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గాధ ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎంలు ఎస్.రమేష్, ఎం.అనురాధ, శ్రీనివాసమూర్తి, ఏరియా సర్వే అధికారి శైలేంద్రకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాసన, రమేశ్వర్‌రావు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు శరత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



పినపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త
ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ వర్ధంతిని ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొని జానంపేటలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలపై నియంతృత్వపు పాలన సాగించిన నిజాం పరిపాలన అంతమొందించడంలో కొమరం భీం వీరోచిత పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. మహనీయుని స్మరించుకుంటూ కొమరం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కొమరం భీం వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు చేసిన ఆదివాసీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు గొగ్గెల రామకృష్ణ దొర, కొమరం శ్రీను, తోలెం శ్రీను, కుర్సం సారయ్య, డి.ఎన్.మూర్తి, యువజన నాయకులు కొర్స ఆనంద్, తోలెం అర్జున్, తహసీల్దార్ నరేష్, ఎస్ఐ రాజ్‌కుమార్, ఎంపిడిఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం పర్యటన



పినపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా జానంపేట గ్రామంలో రైతుల సమిష్టిసహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతులు ప్రజల కోసం వారి సౌకర్యార్థం సొంత ఖర్చులతో నూతన బస్ షెల్టర్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. జానంపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆవుల రంగారావు దశదిన కర్మల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బయ్యారం గ్రామానికి చెందిన బండ్లలక్ష్మి దశదిన కర్మలకుహాజరై మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం, పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి, వెంకట రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పరిమి వెంకట్రావు, పేరం వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, కొరస ఆనంద్, తోలెం అర్జున్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తహసీల్దార్ నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వరరావు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

పినపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త
మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామంలో సాయిబాబా ఆలయంలో బుధవారం చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయంలో హుండి పగులగొట్టి నగదు దొంగిలించారు. గురువారం ఉదయం ఆలయానికి వెళ్లిన అర్చకులు అంబడిపూడి ప్రసాద్ శర్మ దొంగతనం జరిగిన విషయం గ్రామపెద్దలకు తెలిపాడు. విషయం తెలుసుకున్న ఇ.బయ్యారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ



*ఖమ్మం,అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. హైద్రాబాద్‌లో గచ్చిబౌలి ప్రాంతంలో ఒక యువతి ఉద్యోగం చేసుకొని ఇంటికి వెళ్లడానికి ఎదురు చూస్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఆ మహిళను ఎక్కించుకొని అత్యాచారాన్ని చేయడాన్ని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ ఛైర్మన్ నరాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. ఒక మహిళకు అర్ధరాత్రి స్వతంత్ర్యం వచ్చినట్లుగా లేది అనిపిస్తుంది ఎందుకంటే మహిళలను బానిసలుగా చూస్తున్న తరం పోవాలి. కఠినమైన చట్టాలను పార్లమెంట్‌లో తీసుకొస్తే కానీ మహిళలపై అత్యాచారాలు మానభంగాలు ఆగవు. ఇతర దేశాలలో మహిళలపై అత్యాచారాలు జరిగితే మానభంగాలు జరిగితే పబ్లిక్‌లో నడిరోడ్డుపై ఏ విధంగా ఉరితీస్తారో ఆ విధమైనటు వంటి చట్టాలను భారతదేశంలో తీసుకొని రావాలని సఖి జాతి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ నరాల సత్యనారాయణ అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కూడా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. మహిళపై అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలనను మానభంగం చేసి ముక్కముక్కలుగా నరికి సంచులలో కట్టివేస్తున్నటు వంటి సందర్భాలు ఎన్నో చూసాం కాబట్టి మహిళలపై అత్యాచారాలు చేస్తే వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి లేదా ఉరితీయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటి నాగమణి, సిహెచ్.నాగమణి, దండమూడి గిరిజ, అనికాగౌరీ, రాయల సంధ్య, దామా స్వరూప, ఊటుకూరు సింధు, కేశవపట్నం రాజ్యలక్ష్మి, మహేశ్వరపు మాధవి, వేముల సీతక్క, కల్వకుంట్ల శాంతి, గెల్లా కృష్ణవేణి, దిరిషాల ఉమా, గంగుల శ్రీదేవి, యలమ కంటి అనసూయ, బల్లెం, స్వరూప, రణబోతుల ఉమా, ఎస్.నాగమణి, అబ్బూరి సింధు, ప్రతిఅనసూయ, చింతల సుజాత, దుగ్గిరాల కోటేశ్వరి, ఇటికాల లత, కె.కమల, ఇనగాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు రండం శ్రీను మృతికి మావోయిస్టుల సంతాపం

*చర్ల, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొమరారం గ్రామానికి చెందిన సాంస్కృతిక కళాకారుడు, ప్రజాకవి రండం శ్రీను ఈ నెల 12వ తేదీన అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడని, ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అమరుడు కా.రడం శ్రీనుకు కన్నీటి నివాళి అర్పిస్తుందని గురువారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. నేడు జరుగుతున్న వర్గ పోరాటంలో ప్రజల పక్షాన నిలిచి జన నాట్య మండలిలో చేరాడని, సామ్రాజ్య వాదానికి, దళారీ నిరంకుళ బూర్జువా వర్గానికి, భూస్వామ్య వర్గాలకు, వ్యతిరేక విప్లవ గీతాలను తన గొంతు ద్వారా వినిపిస్తూ సామాజిక ఉద్యమాలలో ప్రజలను సమీకరించాడని పేర్కొన్నారు. ఈ క్రమంలో శ్రీనుపై నిర్భంధం పెరిగిందని, నిత్య నిర్భందాన్ని సైతం ఎదుర్కొంటూ ప్రజా ఉద్యమానలు వీడలేదని, దోపిడి పాలకు అమలు చేసిన ఫాసిస్టు నిర్భందం కారణంగా జన నాట్య మండలి కొంత తాత్కాలిక ఇన్‌యాక్టీవ్ కావడంతో ప్రజలను వదలలేక ప్రజా నాట్య మండలిలో చేరి ప్రజల పక్షాన తెలంగాణ మలి దశ ఉద్యమంలో ప్రజాస్వామిక తెలంగాణ కోసం తన గళాన్ని వినిపించాడని తెలిపారు.

ఆ తరువాత అనారోగ్యం నుంచి ప్రజా నాట్య మండలి నుంచి ప్రజా సంఘంలో చేరి చివరి వరకు ప్రజల తరుపున పోరాడాడని, ప్రజల పక్షపాతి రండం శ్రీనుకు మా పార్టీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని, వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతుందని, కుటుంబానికి, బంధు మిత్రులకు రండం శ్రీను యొక్క ఆశయాలను, ఆదర్శాలను పునికి పుచ్చుకుని తన వారసులుగా తాను ఆశించిన బాటలో నడవాలని కోరుతున్నామని, మిలిటెంట్ ప్రజా ఉద్యమాలకు ఊపిరిని ఊదుతూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం వలన రండం శ్రీనుకు నిజమైన నివాళి అర్పిద్దాం అంటూ అధికార ప్రతినిధి జగన్ పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

## అన్ని రకాల పంటలను కొనుగోలు చేయాలి



*ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు వ్యాపారుల మోసాలను అరికట్టి, చిల్లర కౌంటర్లను మూసివేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న డిమాండ్ చేశాడు. పలు డిమాండ్స్‌తో కూడిని వినతి పత్రాన్ని తహశీల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చిల్లర కౌంటర్ల వద్ద అతి తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారన్నారు. పత్తి క్వింటాలుకు రూ.15000లు, క్వింటాలు పత్తికి రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాంధీ, ఆర్‌సిఎస్ బోస్, నాయిని రాజు, రాంబాబు, లక్ష్మయ్య, వీరభద్రం తదితరులున్నారు.

## జెకె ఓసి పనుల పురోగతిపై సమీక్ష



*ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

పట్టణంలోని 24ఏరియా వైసిఓఏ క్లబ్‌లో జెకె-5 ఓసి నూతన గని పనుల పురోగతిపై ఏరియా అధికారులతో జిఎం జాన్ ఆనంద్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడబోయే జెకె-5 ఓసి గని ఏర్పాటుకు సంబంధించిన 151.85 హెక్టార్ల అటవీ భూమి వాడకానికి సూత్రప్రాయంగా కేంద్ర ప్రభుత వ్ం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తదుపరి కావాల్సిన ఉత్తర్వుల కొరకు చేయవలసిన పనులకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. నూతన ప్రాజెక్ట్ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజిఎం(ఈఈ) గిరిధర్‌రావు, ఇంజనీర్ నరసింహరాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్, సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజిఎం సివిల్ రవికుమార్, డిజిఎం సర్వేబాలాజీ, అధికారులు ధనుంజయరెడ్డి, స ంపత్, మధుబాబు, చెన్నయ్య, మహేష్, పవన్, సాయి, స్వరూప్ తదితరులున్నారు.



## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం మన్యం వీరుడు కొమురం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. కొమరం భీమ్ ఆశయాలను, త్యాగాలను, పోరాటాలను జీవిత చరిత్రను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సునీల్‌కుమార్, పర్యవేక్షకులు బీ.రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు జీ.రఘుకుమార్,




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అంగన్వాడీ టీచర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



*టేకులపల్లి,ప్రభాతవార్త,అక్టోబర్ 17:*

తెలంగాణ రాష్ట్రంలో మినీ నుంచి మెయిన్ 4వేల మంది అంగన్వాడీ టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహయ కార్యదర్శి అబ్దుల్ నబి, అంగన్వాడీ టేకులపల్లి ప్రాజెక్ట్ కార్యదర్శి కొండపల్లి శకుంతల అన్నారు. టేకులపల్లి ఐసీడీస్ కార్యలయం వద్ద ఆందోళన చెపట్టి సీడీపీవో మంగతా రకు వినతి పత్రం అందజేశారు. ఐదు నెలలుగా సగం వేతనాలే చెల్లించారని ఐసీడీఎస్ మంత్రికి వినతి పత్రం అంజేసిన ఫలితం లేదని అన్నారు. అంగన్వాడీ టీచర్లకు వేతనాలు తక్షణమే చెల్లించకుంటే ఆందోళనలు చెపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనసూర్య, శ్రావణి, జయశ్రీ, కోటమ్మ, వెంకటనర్సమ్మ, రాంబాబు, సరిత, అరుణకుమారి, సరిత, సత్యవతి, లీలావతి, అన్నపూర్ణరాణి, సుభద్ర, సుజాత, సుశీల, జైచిత్ర పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్‌లో కార్డన్ సెర్చ్.. 24 వాహనాలు స్వాధీనం..

*ఇల్లెందు, అక్టోబర్ 17 ప్రభాతవార్త*




ఇల్లెందు మండలం, రాజీవ్ నగర్ తండాలో పోలీసులు గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు, ఇన్సూరెన్స్, లైసెన్స్ లేని 24 వాహనాలను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. ఈ



సందర్భంగా డిఎస్‌పి చంద్రబాను మాట్లాడుతూ కొత్తవారు మీ గ్రామానికి వస్తే పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. వారిపై అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగతానాలు చేసిన ద్విచక్ర, ఇతర వాహనాలను అమ్మడం, కుదవబెట్టడంలాంటి ప్రయత్నాలు ఎవరైనా చేస్తే తెలియజేయాలన్నారు. వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, గంజా, గుట్కా, పాన్ మసాలాలు ఎవరైనా అమ్మినా, సేవించిన తెలపాలని కోరారు. ఎవరు కూడా మత్తు పదార్థాలు సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా దొరికితే కఠిన శిక్షలు ఉంటాయని, కొత్త చట్టాల ప్రకారం 20 సంవత్సరాలకు పైబడి శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వినాయకపురంలో శబరి స్మృతి యాత్ర



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం ఆధ్వర్యంలో చేపట్టిన శబరి స్మృతి యాత్ర జరిగింది. గురువారం శ్రీ స్వామివారి ప్రచార రథముతో శోభాయాత్ర గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వరకూ సాగింది. అనంతరం ముత్యాలమ్మ



తల్లి ఆలయం వద్ద శ్రీ స్వామివారి ప్రచార మూర్తులకు కల్యాణోత్సవమును ఘనంగా జరిపారు. అనేక మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా క్రతువుల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
అప్‌గ్రేడ్ అయిన మినీ అంగన్‌వాడీ టీచర్స్‌కు పూర్తి వేతనం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈమేరకు జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మినీ అంగన్‌వాడీ టీచర్స్‌ని అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినా పూర్తి వేతనం ఇవ్వకుండా పాత పద్దతిలోనే వేతనం ఇవ్వడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు కావస్తున్నా ఏవీ పరిష్కరించబడలేదన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ టిఎ, డిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధా, కృష్ణవేణి, రాజేశ్వరి, వెంకటరమణ, చౌద తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గరుఢసేవా మహోత్సవం

## -స్వామివారికి దర్శించుకున్న భక్తులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని హరిహర దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గరుఢసేవా మహోత్సవం గురువారం కన్నుల పండువగా సాగింది. ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గరుఢసేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులతో పాటుకట్నుకానుకలు సమర్పించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహోత్సవాలలో భాగంగా స్వామివారి గరుఢసేవా మహోత్సవం నిర్వహించగా శుక్రవారం తెల్లవారిజామున స్వామివారి రథోత్సవం జరుగనుంది. రథోత్సవం పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. స్వామివారి బ్రహోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి



*దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మినీ అంగన్‌వాడీ టీచర్స్‌ని అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినా పూర్తి వేతనం ఇవ్వకుండా పాత పద్దతిలోనే వేతనం ఇవ్వడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు కావస్తున్నా ఏవీ పరిష్కరించబడలేదన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ టిఎ, డిఎ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల అర్జునరావు, యూనియన్ నాయకులు సూరమ్మ, జ్యోతి, జయ, స్రవంతి, రమణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులు అందజేత



*దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి పలువురు సిఎంఆర్‌ఎఫ్‌కు చేసుకున్న దరఖాస్తులను గురువారం హైదరాబాద్‌లోని సెక్రటిరియేట్‌లో అందజేయడం జరిగింది. నియోజకవర్గంలోని మొత్తం 106 సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయగా అట్టివాటిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సెక్రటిరియేట్‌లో సంబంధిత అధికారికి అందజేశారు.

## యుడైస్ నివేదికల పరిశీలన



*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్‌ఎం పి హరిత యుడైస్ నివేదికలను పరిశీలించారు. అశ్వారావుపేట, పేటమాలపల్లి, బిసి కాలని, ఎఎస్‌ఆర్‌నగర్, నందమూరినగర్ పాఠశాలలను సందర్శించి డైస్ నివేదికల్లో పొందుపరిచిన అంశాలను వాస్తవ పరిస్థితులన సరిపోల్చి చూశారు. డైస్ నివేదికల్లో తప్పులు దొర్లకుండా చూడాలని హెచ్‌ఎంలకు సూచించారు. నమోదులో ఏమైనా తప్పులు ఉంటే వాటినిఇ ఆన్‌లైన్ ద్వారా సరిచేసి కొత్త నివేదికలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## పదోన్నతిపై వెళ్తున్న సివిల్ జడ్జి రామారావుకు సన్మానం



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,17,ప్రభాతవార్త ;*
దమ్మపేట సివిల్ జడ్జిగా పనిచేసి పదోన్నతిపై వెళ్తున్నా బత్తుల రామారావుకు దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహితా మాట్లాడుతూ దమ్మపేట కోర్టులో సివిల్ జడ్జిగా పనిచేసి సినియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపై కొత్తగూడెం సినియర్ కోర్టుకు వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, నా పదవి కాలంలో నాకు సహకరించిన న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి, పోలీస్ వారికి, కోర్టు కక్షిదారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్, కార్యదర్శి గొందిమురళిమోహన్, సినియర్ న్యాయవాదులు ఉడత నేని శ్రీను, శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్ర, సంజయ్, ఉదయ్ భవాని, కృష్ణ యాదవ్, కాలం సంధ్యారాణి, అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ జిల్లాస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 17 ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 19న అనగా శనివారం జరిగే బిఆర్‌ఎస్ జిల్లా స్థాయి విస్తృతసమావేశాన్ని బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఓ ప్రకటనలో కోరారు. పార్టీ అధిష్టానుసారం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన నిర్వహించబోయే సమావేశానికి అందరూ హాజరుకావాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నదం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి బిఆర్‌ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్‌రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంఎల్‌ఏ లు మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కావునా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, వివిద స్థాయిలలో ఉన్న మాజీ బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

## బదిలీ అవుతున్న ఎఇకి సన్మానం

*దమ్మపేట,అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



విద్యుత్ శాఖలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ (ఎఇ) జల్లిపల్లి మహేష్‌ను తోటి ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు. మండలంలో గత 8 సంవత్సరాలుగా దమ్మపేట, గండుగులపల్లి సెక్షన్‌లలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న మహేష్ భద్రాచలం ట్రాన్స్‌ఫార్మర్ ఎఇగా వెళ్తున్న నేపథ్యంలో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ ఉద్యోగులు కె చెన్నారావు, ఎన్‌ఆర్‌కె గాంధీ, కె కరుణాకర్, ఎస్ నాగభూషణం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేసాం...

## చట్ట ప్రకారం నడుచుకుంటాం...!-ఆలయ నిర్మాణంలో మీ పాత్ర ఏమిటీ...? ఆలయం వేధికగా రాజకీయాలా...?- విలేఖరుల సమావేశంలో మండేపూడి

**కారేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయ పునర్ నిర్మాణంలో అందరి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేసి కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు పనిచేశానని ఏ విషయమైనా చట్ట ప్రకారం నడుచుకుంటానని తెలుపుతూ నాడు సహకరించని వ్యక్తులు మాట్లాడితే సహించేది లేదని పెద్దమ్మతల్లి ఆలయ పునర్ నిర్మాణ ధర్మకర్త మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లిలో తన నివాసమందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... సింగరేణి గ్రామంలో అన్ని వర్గాల సమిష్టి కృషి సమన్వయం అభిప్రాయాల కనుగుణంగా పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఆలయ అబివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా నడుచుకోవద్దని తెలిపినందుకే కొందరు విమర్శలు చేశారన్నారు. నాటి ఆలయ నిర్మాణ క్రమంలో ఏలాంటి సహకారం అందివ్వని వ్యక్తులకు ఏలా అప్పగిస్తామని అన్నారు. కారేపల్లిలోని శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించింది... ఎవ్వరు...? ఆలయం నిర్మించి 2017 నుండి 6సంవత్సరాలు నేను చైర్మన్‌గా, ఎర్ర నర్సింహారావు, కార్యదర్శిగా, కులాలవారీగా 11మంది సభ్యుల కమిటీగా భక్తుల కమిటీ సహకారంతో గుడిని అభివృద్ధి చేశారు ఇందులో ఇప్పుడు గుడి నిర్మాణంలో గానీ, ఫంక్షన్ హాల్ నిర్మాణంలో గాని, నైవేద్య శాల నిర్మాణంలో గానీ, గుడిలో సమస్థ పశువులు సమకూర్చడంలో నీ పాత్ర ఏమిటీ...? అసలు గుడి నిర్మానం జరిగేటప్పుడు నీ పరిస్థితి ఏమిటో...? ఈ గ్రామ ప్రజలకు తెలియదా...? అన్నారు. 2016లో డబ్బులు లేక నిర్మాణం ఆగిపోతే ఒక వ్యక్తి వద్ద వడ్డీకీ తెచ్చి గుడి నిర్మాణం పూర్తి చేశారు. అప్పుడు ఎక్కడికి పోయారు. మీరు గుడి నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రతిష్ట కొరకు గ్రామంలోని అన్ని కులాల పెద్దలని పిలిచి 2017 జూన్‌లో ప్రతిష్ట బాగుందనిచెప్పాకాగ్రామంలోని ప్రజలందరూ ప్రతిష్ట కొరకు వస్తు, ధన రూపేణా సహకరిం,గా, ప్రతిష్టను దిగ్విజయంగా ప్రస్తుత మంత్రివరఉ్యులు, అప్పటి పార్లవమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,, అప్పటి వైరా శాసనసభ్యులు మదన్‌లాల్ సమక్షంలో పూర్తి చేసుకోవటం జరిగింది. ప్రతిష్ట పూర్తి అయిన 16రోజుల పండుగ నాడు ప్రతిష్టకు సహకరించిన భక్తులందరికి అప్పటి సీఐ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. అప్పటికీ ఇవ్వాల్సిన వారికి అందరికి ఇవ్వగా ఇంకా రూ. 15.50లక్షలు బాకి ఉండగా వద్దిరాజు రవిచంద్ర రూ. 3లక్షలు, తాతా శ్రీనివాసరావు రూ. 1లక్ష, గ్రామ పంచాయితీ కార్మికులు రూ. 10వేలు మొత్తం రూ. 4లక్షలు 10వేలు రాగా, బాకీ పడ్డ రూ. 15.50లక్షలలో రూ. 4.10లక్షలు పోగా రూ. 11లక్షలు బాకీ ఉండగా సదరు బాకీ మొత్తం సొంత స్థలం అమ్మి కట్టారు. ఇప్పుడు మాట్లాడేవారు ఆ రోజు ఎందుకు మాట్లాడలేదు. గుడి కట్టి ఎండోవమెంట్ లో 43రిజిస్ట్రేషన్ చేసింది... నేను కాదా..! గుడి నిర్చించి మొత్తం అభివృద్ది చేశాకా ఇప్పుడు వచ్చి ఆలయంలో రాజకీయాలు చేస్తోంది...? ఎవ్వరు అన్నారు. గుడి ప్రతిష్ట సమయంలో గోడకు నిర్మాణ కర్త మండెపూడి శ్రీనివాస్ అని పెట్టిన శిలాఫలకాన్ని ఆలయానికి ఎస్పై , సీఐ, తహశీల్దార్, ఇతరఉలు వచ్చినప్పుడు కనబడకుంబా సిస్టక్కర్లు వేసిన విషయం నిజం కాదా....? అన్నారు. స్టిక్కర్లను చించి వేయడంతో శిలాఫలకం కనపడకుండా అమ్మవారి ఫోటో అడ్డుగా ఎందుకు పెట్టారు. మాట్లాడితే తురక నారాయణ అనే వ్యక్తి నాది భూమి అంటున్నారు. అదే నిజమైతే అయితే 2016లో అప్పటి తహశీల్దార్ స్దానిక వీఆర్ఓతో విచారణ జరిపి అది గుడి స్థలం అని లిఖితపూర్వకంగా ఇచ్చారన్నారు. నేను గుడి నిర్మాణం చేసింది. గ్రామం కొరకు నా ఇంటి కొరకు కాదు. గ్రామంలోని అన్ని కులాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. అసలు నువ్వు ఏమి తెచ్చావని నన్ను అడుగుతున్నావు...? నీకు భక్తి అనేది ఉంటే శ్రీరామ నవమి సందర్భంగా రూ. 60వేలు ఖర్చు చేసి పండరి అనే భక్తుడు పంచలోహ విగ్రహాలు తేస్తే ఎందుకు తీసుకోలేదని బిక్యాతండాలో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో గ్రామ ప్రజలందరికి తెలపాలి. ఏదైనా దేవుడి మీదభక్తితో గుడి అబివృద్ధికి కృషి చేయాలి తప్ప కులం పేరుతో తిట్టడం వస్తువులు తీసుకొని పోయారని ప్రచారం చేయటం సరైన పద్దతి కాదు. సింగరేణి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం పెద్దమ్మతల్లి ఆలయం నిర్మించడంతో పాటు నా భార్య మండేపూడి రాణి సర్పంచ్‌గా పనిచేసిన సందర్భంలో అమరణ నిరాహార దీక్షకు సైతం వెనకాడకుండా సింగరేణి నిధుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేశాను. ఆలయం వేధికగా రాజకీయాలు చేయడం సరైంది కాదని ఈ పద్దతి మానుకుంటే మంచిదని హితవు పలికారు. కొంత మంది వ్యక్తులు కావాలని దౌర్జన్యంగా ఆలయంలో ప్రవేశించి రాజకీయాలకు వేదికగా చేస్తున్నారని ఆరోపించారు. చట్ట ప్రకారం ముందుకు వెళ్ళడానికి సిద్దమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిల్లి వెంకటేశ్వర్లు, ఎలగంది మధు, ఒరుగంటి రాజు, చిరునోముల రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గ్రామ కమిటీలలో వర్గ బేధాలు

## - కుల ప్రాతిపదికన గ్రామ కమిటీలు నిర్వహించాలి
## - కొన్ని కులాలకు అందని ద్రాక్షగా మిగిలిన ఇందిరమ్మ కమిటి సభ్యత్వం
## - కల్లూరు మేజర్ పంచాయితీలాంటి పెద్ద పంచాయితీలలో ఇందిరమ్మ గ్రామ కమిటి సభ్యులను పెంచాలి

**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
కల్లూరు మండలంలో పెద్ద పంచాయితీలు చిన్నకోరుకొండి నుండి చెన్నూరు, ఎర్రబోయినపల్లి, పేరువంచ, చంద్రుపట్ల పంచాయితీలలో వర్గబేధాలు, చుచాయగ కనిపిస్తున్నాయని, పెద్ద గ్రామపంచాయితీ అన్నిట్లోనూ కొన్ని వర్గాల వారు ఎడంగా ఉండటం జరుగుతుంది. చెన్నూరు గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేధావులు ఒకసారి ఆలోచించండి. ప్రతి గ్రామ పంచాయితీకి ఐదుగురు చొప్పున ఎంపిక చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది. చెన్నూరు గ్రామ పంచాయితీలో భాగమైన 1100 ఓట్లు కలిగిన రావికంపాడు ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఉంది. అందులో కనీసం ఒక సభ్యుడిని కూడా నియమించకపోవడం చాలా అన్యాయమని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. కమిటీలో మొత్తం ఐదుగురు సభ్యులు కూడా చెన్నూరు నుంచే నియమించడం ఎంత వరకు న్యాయమని అంటున్నారు. 2023 అసెంబ్లి ఎన్నికల్లో చెన్నూరు గ్రామపంచాయితీలో 4300 ఓట్లు ఉంటే పంచాయితీ మొత్తంలో 400 ఓట్ల మెజార్టి కాంగ్రెస్ పార్టీకి వస్తే అందులో రావికంపాడు నుండి 200 ఓట్లు మెజార్టి వచ్చినవి. ఇందిరమ్మ కమిటిలో సభ్యుడిగా ఉండటానికి మా గ్రామనికి అర్హత లేదా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన కార్యకర్తలు బాధ్యతలు తీసుకుని పనిచేసిన నాయకులు మనోవేదన చెందుతున్నారు. ఎమ్మెల్యేని శాసించే స్థాయిలో ఉన్న నాయకుడు గ్రామంలోనే కార్యకర్తలు తమ చెమట చుక్కలను రక్తంగా మార్చి కార్యకర్తలు రాత్రి అనకా పగలనకా పనిచేస్తే మాకు ఇచ్చే బహుమానం ఇదేనా అని అంటున్నారు. మా రావికంపాడు గ్రామం సత్తుపల్లి నియోజకవర్గంలో లేదేమో అని అంటున్నారు. న్యాయం, ధర్మం ఈ విధంగా ఉంది. చెన్నూరు గ్రామ పంచాయితీకి రావికంపాడుకు చెందిన వారు సర్పంచ్‌గా 23 సంవత్సరాలు పనిచేసినారు. అలాంటి చరిత్ర ఉన్న రావికంపాడుకు కనీసం ఒక స్థానం కూడా ఇవ్వకపోవడం పార్టీ మేధావులు, విజ్ఞులు ఆలోచించాలని కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ



**వైరా, అక్టోబర్17,ప్రభాతవార్త:**
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతుల మనువరాలు ఎతిక్ష పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమాల్లో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ కలిసి వృద్ధులకు అన్నతర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, కట్ల సంతోష్, దీప, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్ నర్సింహారావు, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడులో నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



**తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో నిరుపేదలకు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. అలాగే ఎవరికైనా ఆరోగ్యపరంగా అవసరమైన వారికి మందులు పంపిణి చేయడంతో పాటు పేదలు ఉంటే ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, నాయకులు సామినేని రామ అప్పారావు, బోనాసి శ్రీను, లాజర్, చిన్న యేసు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు కేదారి గౌడ్ ఆర్థిక సాయం

**రాజపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
రాజపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు ఆనందం కుమారుడు శ్రీను మరణించగా గురువారం కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ నిర్వాహకులు కేదారి గౌడ్ ఐదు వేల రూపాయలను అంత్యక్రియల ఖర్చుకు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఉప్పల రమేష్, హరిబాబు, మెకానిక్ నరేందర్, శ్రీశైలం, శ్రీను, డప్పు రాజు, పాల్గొన్నారు. నమిల కేదారిని పలువురు అభినందించారు.

### జై శ్రీరామ్ ఫౌండేషన్ సాయం

మెరుగు శ్రీను మృతి చెందగా గురువారం ఆ కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ తరుపున ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, సంగం మధు, శ్రీను, సంగం వేణు, కోయ మధు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# తహసీల్దార్‌పై కలెక్టర్ ఆగ్రహం

**ఆర్డీవో రహస్య నివేదికలో ఏముంది**
**వేంసూరు మండలంలో రచ్చరచ్చ**
**అవుతున్న రెవెన్యూ తీరు**

*సత్తుపల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):* మండల స్థాయి అధికారి హుందాతనంతో ఉండేలా తప్పా చీఫ్‌గా వ్యవహరించి తన హోదాను దిగజార్చుకుంటే సమాజంలో నైతిక విలువలు ఉండవు. వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఎ.రాజు వ్యవహార తీరు పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మల్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వార్త దినపత్రికలో రోడ్డెక్కిన రెవెన్యూ, తహసీల్దార్ వేధింపులు అనే శీర్షిక గురువారం ప్రచురితమవడంతో ఈ వార్తపై కలెక్టర్ కార్యాలయంలో తహసీల్దార్ తీరుపై తీవ్రంగా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ అధికారి సంబంధం లేని విషయంలో తలదూర్చడంతో కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది ఆవేదన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారి తీరు మారకుంటే తామంతా విధులకు హాజరు కాకుండా పెన్ డౌన్ చేస్తామని సిబ్బంది ప్రభాతవార్త ముందు చెప్పారు. సమయ పాలన అంటూ లేకుండా సిబ్బందితో పనులు చేయిస్తున్నాడంటూ సిబ్బంది పేర్కొంటున్నారు.



కార్యాలయ సిబ్బంది తో పాటు రైతులకు కూడా ఈ అధికారితో తిప్పలు తప్పడం లేదు. కార్యాలయంలో గత నాలుగు రోజుల నుండి భూముల రిజిస్ట్రేషన్లు చేయడం లేదని, కార్యాలయం చుట్టూ ప్రతి రోజు ప్రదర్శనలు చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు చేయడం లేదని అడిగితే కంప్యూటర్ రిపేర్ వచ్చిందనే సాకులు చెబుతున్నారని, రిపేర్ వస్తే ఒక రోజులో రిపేర్ అవుతుంది కదా ఇలా ఎందుకు జాప్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మహిళా ఉద్యోగుల పట్ల కూడా తహసీల్దార్ అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా వారితో షేకండ్ తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయనపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. సొంత కార్యాలయ సిబ్బందే కాక, పంచాయతీ రాజ్ గ్రామ కార్యదర్శులు పట్ల కూడా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఈయనపై తీవ్ర ఆరోపణలున్నాయి. కార్యాలయంలోకి వచ్చినటువంటి వారిని కూడా అసభ్యకరంగా, దురుసుగా మాట్లాడుతున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రైతులే కాకుండా పలు రకాల పనులపై కార్యాలయంకు వెళ్లిన వారికి సకాలంలో పనులు చే యకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో దాదాపు 15 మంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ సకాలంలో పనులు చేయకుండా జాప్యం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్డీవో వివరణ :

తహసీల్దార్ ఎం.ఎ. రాజు వ్యవహార శైలిపై కార్యాలయ మినిస్ట్రియల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్‌కు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో రెవెన్యూ సిబ్బందితో, గ్రామ కార్యదర్శులతో విచారించి నివేదికను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు పంపినట్లు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ ప్రభాతవార్తకు తెలిపారు. తాను కూడా పలు మార్లు తీరు మార్చుకోవాలని సూచనలు చేయడం జరిగిందని, అయినప్పటికీ మార్పు లేదని పేర్కొన్నారు.

# ఆఫ్ టైప్ మొక్కలతో నష్ట పోయిన రైతులకు న్యాయం చేయండి

**ఆయిల్‌ఫెడ్ ఎండికి**
**విన్నవించుకున్న రైతులు**

*సత్తుపల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):* పామాయిల్ పంటు సాగులో దిగుబడి రానటువంటి ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కలతో నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్, అగ్రికల్చర్ కమిషనర్ యాస్మిన్ బాషాకు వేంసూరు మండలం, ఎర్రసానివారి బంజర్ గ్రామానికి చెందిన దొడ్డా వెంకట చక్రధర్‌రెడ్డి, దొడ్డా సాయి సుషేతన్ రెడ్డిలు విన్నవించుకున్నారు. ఆఫ్‌టైప్ మొక్కలు రోజు రోజుకు రైతులను నష్టపరిచే విధంగా గ్రామాల్లో వెలుగుచూస్తున్నాయి. సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామంలో పుచ్చకాలయ సోమిరెడ్డి ఆఫ్ టైప్ మొక్కల వల్ల తమకు రూ. 60 లక్షలు నష్టం జరిగిందని హైకోర్టులో నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని ఆయిల్‌ఫెడ్, ఉద్యాన వనశాఖలపై పిటిషన్ వేయడం జరిగింది. ఇదే సంఘటన



వేంసూరు మండలం, ఎర్రసాని బంజర్‌లో పైన తెలిపిన ఇద్దరు రైతులలో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఒక రైతు, మరొక 10 ఎకరాల 20 కుంటల భూమి విస్తీర్ణంలో ఈ పామాయిల్ మొక్కలు నాటడం జరిగింది. 2 ఎకరాల భూమిలో వేసిన మొక్కలు పెరుగుదల లేకపోవడం వల్ల ఆ రైతు మొక్కలతో పాటు దున్నేశారు. 10 ఎకరాల భూమిలో సాగు చేస్తున్న రైతు నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ 250 మొక్కలు కాపుకు రాకుండా పోయాయి. ఇట్టి మొక్కల గురించి ఆయిల్‌ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు ప్రదేశం వద్దకు వచ్చి 90 మొక్కలు కాపు రావని, వాటి స్థానంలో కొత్త మొక్కలు వేసుకోవాలని చెప్పడం జరిగింది. వాస్తవంగా 250 మొక్కలు కాపుకు రాలేదని తను ఆర్థికంగా నష్టపోయానని సంబంధిత అధికారులు ప్రదేశం వద్దకు వచ్చి పరిశీలించి ఎన్ని మొక్కలు కాపుకు రాని ఆఫ్ టైప్ మొక్కలు ఉన్నాయో నిర్ధారించి మాకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. ఆఫ్‌టైప్ మొక్కల తోటను ఆయిల్ ఫెడ్ డివిజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ గురువారం తోటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వాటి స్థానంలో కొత్త ప్లాంటింగ్ వేసుకోవాలని రైతులకు ఆయన సూచనలు ఇచ్చారు.

# సత్తుపల్లి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఏర్పాటు

***23 మందితో ప్రారంభమైన హౌసింగ్ సొసైటీ -అధ్యక్షుడిగా బివి. రామారావు ఏకగ్రీవం***
**కోపరేటివ్ సొసైటీ అధికారుల పర్యవేక్షణలో సొసైటీ ఏర్పాటు**

*సత్తుపల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):* సత్తుపల్లి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఎట్టకేలకు శ్రీకారం చుట్టడం జరిగింది. మొత్తం 23 మందితో ప్రారంభమైన ఈ సొసైటీ ఖమ్మం కోపరేటివ్ సొసైటీ అధికారుల పర్యవేక్షణలో తొలి జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఈ సహకారం సంఘం కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా కోపరేటివ్ సొసైటీ అధికారి ఆదేశాల మేరకు సత్తుపల్లిలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులతో జిల్లా కోపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సమావేశం ఏర్పాటు చేశారు. సభ్యుల దరఖాస్తుల పరిశీలతో పాటు సభ్యులందరి వివరాలను స్వయంగా పరిశీలించి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి హడక్ కమిటీ వేసి తీర్మాణం చేయడం జరిగింది. ఈ హడక్ కమిటీలో సీని యర్ జర్నలిస్టు బివి రామారావును సత్తుపల్లి జర్నలిస్టు మ్యూచువల్ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి అ ధ్యక్షులిగా ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే,ఐజేయు నాయకులు ఎస్‌కె ఖాదర్‌బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐజేయు జర్నలిస్టు సంఘాన్ని గుర్తించి ప్రెస్ అకాడమి ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డిని నియమించిందని గుర్తు చేశారు. నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన బివి. రామారావు



మాట్లాడుతూ భవిష్యత్‌లో సత్తుపల్లిలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంట్లు, ఇళ్ల స్థలాల సాధ నకు, కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ దోహదప డుతుందన్నారు. హౌసింగ్ సొసైటీలో అర్హులైన ప్రతి జర్నలిస్టు సభ్యుడిగా చేరవచ్చని, దీనిలో ఎలాంటి విభేదాలు ఉండవని ఆయన అన్నారు. ఈ జనరల్ బాడీలో ఉపాధ్యక్షుడిగా కలవకొలను సతీష్, కార్యదర్శిగా కందుల గురవయ్య, కోశాధికారిగా ఎం.ఎ .రఫీద్, డైరెక్టర్లు బి. రామకృష్ణ, బత్ర శ్రీనివాస్; నిమ్మగడ్డ శ్రీకాంత్, ఎస్‌కె. మున్నీర్, మోహన్‌రాజు, ఇనప నూరు శ్రీనులను ఎన్నికోవడం జరిగింది.

## 19న ఉచిత కంటి వైద్య శిబిరం

*పెనుబల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త)* ఖమ్మం మమత జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్ వారిచే, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామంలోగల రైతు వేదిక నందు ఉచిత కంటి వైద్య, ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తాజా మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షల నిమిత్తం హాజరయ్యే వారికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీతో పాటు భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9553911909, 8790134893లను సంప్రదించాలని కోరారు.

## తల్లాడలో వాల్మీకి జయంతి వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 17, (ప్రభాతవార్త)* స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి ఎంపిడిఓ యం. చంద్రమౌళి నివాళులర్పించి, వాల్మీకి చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిట కొండపల్లి శ్రీదేవి, సూపరెండెంట్ వాణిశ్రీ, తల్లాడ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, ఏపిఓ కోటయ్య, బిసి సంఘం నాయకులు రావుల గోపీగౌడ్, అమర్లపూడి చింటు, రాయల రాము, పలువురు కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు



*తల్లాడ, అక్టోబర్ 17, (ప్రభాతవార్త)* మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ రంగ సంస్థలకు సీసీ రోడ్డులేని రహదారులను గుర్తించాలని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితీ కార్యదర్శులకు, ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన గ్రామపంచాయితీ కార్యాలయాలు, రైతు వేదికలు,తహసీల్దార్ కార్యాలయాలకు సిమెంటు రోడ్లు లేని వాటిని గుర్తించి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని కోరారు. దాదాపు మండలంలో 27 గ్రామపంచాయితీలు ఉండగా 4 పంచాయితీలు మినహా 23 పంచాయితీల్లో సీసీ రోడ్ల ఆవశ్యకత ఉందని గుర్తించినట్లు ఈ మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో జిల్లా పరిషత్ సీఈఓకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిట కొండపల్లి శ్రీదేవి, ఏపిఓ కోటయ్య, పిఆర్ఎఈ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి దుకాణాల పరిశీలన

*కల్లూరు, అక్టోబర్ 17, (ప్రభాతవార్త)* కల్లూరులో గల ఇందిరా మహిళా శక్తి దుకాణాలను జిల్లా ఏపిడి ఎండి. నూరుద్దీన్ గురువారం పరిశీలించారు. పట్టణంలో మంజూరైన రెడీమేడ్ షాప్, క్రి యూనిట్‌లను పరిశీలించి యజమానులను ఋణమంజూరు విధి విధానం, ఋణం చెల్లించే విధానం గురించి యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యాపారాల ద్వారా కుటుంబాలు అభివృద్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏపిఎం వెంకట రామారావు, ఈఓ నాగేశ్వరరావు, ఆర్‌పి సుజాత, సీసీలు మండల సమైక్య పాలకవర్గం, అకౌంటెంట్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు కర్నాటి కృష్ణయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

*నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):* ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత పోరాటయోధుడు కర్నాటి కృష్ణయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు ఘనంగా కొనియాడారు. నాగార్జునసాగర్ (నందికొండ) ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన యోధుడు కర్నాటి కృష్ణయ్య అని ఆయన చెప్పారు. నేటి యువతకు కర్నాటి కృష్ణయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. ఖమ్మం ద్విసభ్య నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, సిపిఐ జిల్లా నాయకుడు, స్థానిక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య 26వ వర్ధంతి సభ గురువారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ (సిపిఐ కార్యాలయం) నందు మండల సిపిఐ పార్టీ, కర్నాటి కృష్ణయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద గల కృష్ణయ్య చిత్రపటంకు సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, జరిగిన సభలో బాగం హేమంతరావు, పోటు ప్రసాదు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ



పోరాటయోధుడు కర్నాటి కృష్ణయ్య కమ్యూనిస్టు పార్టీలో చేరిన నాటి నుంచి తన తుది శ్వాస విడిచే వరకు పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి కృష్ణయ్య అని వారు చెప్పారు. నైతిక విలువలు కల్గిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు కర్నాటి కృష్ణయ్య అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, కర్నాటి కృష్ణయ్య కుటుంబ సభ్యులు కర్నాటి రవీందర్, నవీన్, నళినీరాణి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, మండల సిపిఐ నాయకులు బాగం నర్సింహారావు, పాల్తియా శ్రీనివాస్ , మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సహాయ కార్యదర్శి ఆలేటి మహేష్, మండల సిపిఐ నాయకులు కాశబోయిన అయోధ్య, పోలంపల్లి నారాయణ, భూక్య రాములు, అయోధ్య, మాధవరావు, వల్లాల కృష్ణ, బోస్, చెన్నబోయిన మల్లయ్య, బాలిన నారాయణ, కృష్ణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, చిర్రా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):* ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జరుగనున్న టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులు, ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో విలీనసభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్మికులు వెంకట్, హీరాలాల్, ఆనంద్, సుజాత, వీర కుమారి, సైదావలి, యశోద, కౌసల్య, ఎస్‌కె.అక్బర్, జానమ్మ, రఘు, విజయ, అమరావతి, లక్ష్మి, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 5క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

*నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):* చెన్నారం గ్రామం నందు గురువారం బజాజ్ డీజిల్ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 5క్వింటాళ్ళ రేషన్ బియ్యంను నేలకొండపల్లి పోలీసులు పట్టుకున్నట్లు తెల్సింది.

## మిర్చిరైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏవో

*కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త) :*



మిర్చితోటలలో వేరు కుళ్ల తెగులు ఆశించడం గమనించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి వాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని మునిగేపల్లి గ్రామంలో మిర్చితోటలను రైతులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిరపలో వేరుకుళ్ల నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు, లేదా కార్బండేజిం1గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రాములతో కలిపి స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. మిరప మొక్కలు పసుపు రంగులోకి మారినట్లయితే యాజమాన్యంలో భాగంగా మొక్క వయసును బట్టి 13 సున్నా 45, మూడు పందొమ్మిదులు, 5 నుంచి 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అంతే కాకుండా మిరపలో పై ముడత గమనించడం జరిగిందని నివారణకు వేపనూనె 1500 పీపీఎం, 5 మిల్లీలీటర్లు, ఫిప్రోనిల్ 2 మిల్లీలీటర్లు లేదా ఎసిటమిప్రిడ్ 0.2గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కింది ముడత నివారణకు స్పైరోమెసిఫేన్ 1 మిల్లీలీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రామ రాంబాబు, కామినేని మాధవరావు, ఆది తదితర రైతులు పాల్గొన్నారు.

## సమాజానికి విలువలు నేర్పించిన వ్యక్తి వాల్మీకి మహర్షి



*కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త) :* రామాయణ మహాగ్రంథాన్ని రచించి సమాజానికి విలువలు నేర్పించిన మంచి వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండలపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సిబ్బందితో కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషిచేయాలన్నారు. వాల్మీకి మహర్షి ఆనాడే ఎంతో విలువలతో కూడిన రామాయణం రచించి చరితార్థుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు, ఉపాధిహామీ ఏపీవో అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి : ఏడీఏ

*కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త) :*



పత్తి, వరి, మిర్చి వంటల వెరిఫి కేషన్‌లో భాగంగా చౌటపల్లి గ్రామంలో క్షేత్ర పరిశీలన చేపట్టడం జరిగిందని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. గురువారం ఆమె రైతులతో మాట్లాడుతూ రైతులు పత్తిలో గులాబి రంగు పురుగును గమనించినట్లయితే సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం వరిలో వస్తున్న బ్యాక్టీరియాఎండాకు తెగులు, సుడిదోమ వ్యాప్తి ఉధృతంగా ఉందని వాటి నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు చేపట్టాలని తెలిపారు. అక్కడక్కడ వరికోతలు ప్రారంభమయ్యాయని, ఈ నేపథ్యంలో రైతులందరూ మండలంలో అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా 12 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మానస, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

*కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*



కామేపల్లి శాఖ గ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.లైబ్రేరియన్ ఎస్.లలిత కుమారి ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించార వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లైబ్రేరియన్ లలితకుమారి మాట్లాడుతూ.... సంస్కృతి సాహిత్యంలో ఆది కవి రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాన నిధి వాల్మీకి మహర్షి అన్నారు.ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా ఇచ్చిన ఆది కవి మహర్షి వాల్మీకి అని అన్నారు.ఘనంగా నిర్వహించిన ఈ జయంతి కార్యక్రమంలో పాఠకులు, చందాదారులు, గ్రామస్తులు దీవెల రంగయ్య, కొమ్మినేని భద్రయ్య, పేరసాని వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మిషన్ భగీరథ హెల్పర్ షాహిదా, తులసి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి...



*కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):* గర్భిణీ మహిళలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సైదులు,మండల వైద్యాధికారి డాక్టర్‌నెల్లూరి చందన కోరారు.కామేపల్లి మండలం ముద్దులపల్లి సబ్ సెంటర్ పరిధిలోని ఊటవాగు ప్రాంత గుంపులో గురువారం కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన ఇంజెక్షన్లు ఇచ్చి మందులను పంపిణీ చేశారు.పలు సలహాలు,సూచనలు కూడా చేశారు.తీసుకోవల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.చిన్న పిల్లలకు,గుంపు వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.రక్తహీనతకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైతం వివరించారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సైదులు కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.గర్భిణీ మహిళల సుఖ ప్రసవాలకు సర్కార్ దవాఖాణాలు నిలయాలు అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన, సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో వెంకటేశ్వర్లు,ఏసిడిఎస్ అధికారులు,సిబ్బంది,హెల్త్ సూపర్‌వైజర్ రాధాకృష్ణ,స్టాఫ్ నర్స్ పుష్పలత,ల్యాబ్ టెక్నీషియన్ కె.ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు రమణమ్మ, నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ





## ఖమ్మంలో చత్రపతి శివాజీ ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఇటీవల భాగ్యనగరంలో ఒక ఆలయంపై జరిగిన దాడిని కొందరు ఆకతాయి చర్యగా భావిస్తూ సదరు సంఘటనను ఆషమాషిగా తీసిపడేస్తున్నారని ఇది కేవలం ఆలయంపై మాత్రమే కాదు మన విశ్వాసాల మీద జరగిన దాడి వంటిదని భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని ఖానాపురం ప్రాంతంలో గురువారం ఖానాపురం చత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఇది క్షమించరాని నేరమని, ఏ మతం కూడా మరో మతం మీద దాడి చేయడానికి ఒప్పుకోదని, పోలీసులు నిందితులపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ,ఆయన విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. చత్రపతి శివాజీ వంటి వీర పురుషుడి గురించి భావితరాలకు ఒక సందేశం, ఒక స్ఫూర్తిగా ఈ విగ్రహం నిలుస్తుందన్నారు.అనేక మతాలకు భారతదేశం నిలయమని ఇక్కడ అత్యధికశాతం హిందువులు ఉన్నారని,కొంతమంది పిడికెడు మంది వ్యక్తులు ఈ దేశంలో అశాంతి రగిలించడానికి, విషపు బీజాలు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. కొంత మంది నాయకులు, కొన్ని పార్టీలు ఆలయంపై దాడి లాంటి ఉన్మాద చర్యలకు బాసటగా నిలుస్తున్నారని, ప్రశాంత వాతావరణంకు మారుపేరుగా ఉన్న భాగ్యనగరంలో ఇలాంటి చర్యలు అశాంతి ప్రభలే ప్రమాదాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇలాంటి విషయాలపై సంపూర్ణ సమాచారముందని, తగిన సమయంలో తగిన విధంగా స్పందించడం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు, ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోదరావు, స్థానిక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బిజేపి నేతలు అల్లిక అంజయ్య, ఖానాపురంకు సంబంధించిన వివిద పార్టీల నాయకులు, ఖానాపురంకు చెందిన వివిధ సంగాల నాయకులు పార్టీలతీతంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ

### మహర్షీ శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆదికవి, రామాయణ గ్రంధ రచయిత మహర్షీ శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రామాయణ గ్రంధాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికి బోధించారని, మహాకవి వాల్మీకి జయంతిని అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మికి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్‌ల సూపరింటెండెంట్‌లు సిబ్బంది, బిసి సంఘం నాయకులు జక్కుల వెంకటరమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె.ఉపేందర్‌రావు, డి.శ్రీనివాసరావు, ఎం.నరసింహారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి.వెంకటరామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**
గురువారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ గుర్తు చేశారు. ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం. పెద్దది మహాభారతం అని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అని, ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా కవులుగా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవిలు పాల్గొన్నారు.

# పెండింగ్ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి




### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**
జిల్లాలో పంచాయతీ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టట్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ ధరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులను రోజుకు కనీసం 10 ధరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ధరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. ప్రతీ ధరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమా వేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృత్యుమార్గం..!

### -మణుగూరు-ఏటూరునాగారం రోడ్డు గుంతలమయం
### -ప్రయాణికుల గుండెల్లో భయం
### -మరమ్మతులు చేయని అర్‌అండ్‌బీ అధికారులు
### -అవస్థలు పడుతున్న ప్రయాణికులు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :**



మణుగూరు–ఏటూరునాగారం రోడ్డు అద్వానంగా మారింది. మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం బీటీపీఎస్ వరకు రోడ్డు గంతలమయంగా తయారైంది. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో వాహనదారులు పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి నిత్యం ప్రమాదాలు ఈ మార్గంలో జరుగుతున్నాయి. వందలాది బొగ్గు, ఇసుక లారీలతోపాటు బస్సులు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతున్నాయి. ఈ రోడ్డుపై గుంతలు ఏర్పడి కంకర తేలడంతోపాటు వర్షం పడటంతో ఆ నీరు గుంతల్లో నిలుస్తుంది. ప్రమాదకర గుంతల్లో వాహనదారులు పడి అనేక మంది తీవ్రంగా గాయపడుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది మృత్యువాత పడ్డారు. అనేక మంది వాహనదారులు ఆర్థికంగా నష్టపోయారు. అయినప్పటికీ ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు మరమ్మతులు చేయకపోవడం ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వచ్చినప్పటికీ అర్‌అండ్‌బీ అధికారులు కనీసం గుంతలు పూడ్చడం లేదు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలు పూడ్చాలని ప్రయాణికులు, వాహనదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

# బిటి రోడ్ల అభివృద్ధికి రూ.19.70 కోట్ల నిధులు మంజూరు

### కాంగ్రెస్ మండల నాయకులు హర్షం

**బోనకల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
గ్రామాలభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం మరో ముందుడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉత్తమంగా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందుకు తాను పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి భారీగా నిదులు సమకూరుస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. తాజాగా మండలంలో బిటిరోడ్ల అభివృద్ధి కోసం రూ.19.70 కోట్ల లక్షల రూపాయలు కేటాయిస్తూ జీవో జారీ చేశారు. ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్, మండల కాంగ్రెస్ అద్యక్షులు గాలిదుర్గారావు, మాజీ జడ్పీటిసి మోదుగు సుధీర్‌బాబు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావులు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు

## వసుధ ఫౌండేషన్ చేయూత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని భూపతిరావు కాలనీకు చెందిన ఇమ్మడి సతీష్ కుమారుడు సంతోష్ కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. సతీష్ వసుధ




ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరావును ఆశ్రయించగా గురువారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన పోలిశెట్టి సురేష్ అనే మరొక వ్యక్తి పూర్తిగా కంటి చూపు కోల్పోవడంతో వసుధ ఫౌండేషన్ సంస్థ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అనారోగ్య బాధిత కుటుంబసభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ రామలింగరాజు, శ్రీనివాసరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో మృతిచెందిన చిన్నభిక్షంకు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీనియర్ పార్టీకు చెందిన సీనియర్ నాయకుడు దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన పిల్లా చిన్నభిక్షం (60) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీయం పార్టీ నాయకులు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, సందర్శించి నివాళులు అర్పిం



చారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అనేక ఉద్యమాల్లో సీపీయం పార్టీ తరుపున పోరాడి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి చిన్నభిక్షం తన వంతు కృషి చేశాడని వారు గుర్తు చేస్తున్నారు. మృతుడు చిన్నభిక్షం కుమారుడు బిల్లా ముత్యాలరావు సీపీయం పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నాడు.

## రామాలయంలో ఘనంగా శబరి స్మృతి యాత్ర

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో గిరిజనుల ఆడపడుచు అయిన దమ్మక్కకి మారోపేరు అయిన అపర శబరీ అని ఇందుకు గాను భద్రాచలంలో సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శభరి స్మృతి యాత్రగా కార్యక్రమం నిర్వహిస్తారు. ఇది గిరిజనుల పండుగగా ఘనంగా జరుపుకొంటారు. శబరి చిత్రపటంతో భక్తులు జయ జయ ద్వారాఆలు మధ్య మేళతాళాల నడుమ మంగళ వాయిద్యాలతో గిరి ప్రదక్షణ నిర్వహించారు. శబరి పేరుతో జరిగిన నిత్య కళ్యాణంలో పుష్పాలనను ఫలాలను అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్.రమాదేవి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదుగురిపై బైండోవర్ కేసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని అక్రమంగా నాటుసారా అమ్ముతున్న ఐదుగురు వ్యక్తులపై ఎక్సైజ్ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేసి తహసిల్దార్ కార్యాలయంలో హాజరు పరిచారు. మండల పరిదిలోని నర్సాపురం, నడికుడి, కేశవపట్నం, పెద్దనల్లబెల్లి, గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు నాటుసారా విక్రయాలు జరుపుతున్నారని అందుచే వారిపై బైండోవర్ నమోదు చేసి దుమ్ముగూడెం తహసిల్దార్ ముందు హాజరు పరిచినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సీతారామరాజు, హెడ్‌కానిస్టేబుల్ హలీం, సిబ్బంది రాజేష్, కిరణ్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర మహాసభలకు మహిళలు కదలిరండి

సారపాక, ప్రభాతవార్త :

ఐద్వా రాష్ట్ర మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో కదలి వచ్చి మహాసభలను జయప్రదం చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ




సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బూర్గంపహాడ్ మండల కమిటీ సమావేశం సారపాక కార్యాలయంలోని మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ .. కొత్తగూడెంలో 21,22,23న జరగనున్న మహాసభలో సామాజిక రంగాల్లో వమిళల సమానత కోసం ఐద్వా కృషి చేస్తుందని, రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు మహిళలను సిద్ధం చేయడం కోసం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా బూర్గంపహాడ్ మండలం నుంచి వందలాదిమంది కదిలి రావాలని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం టౌన్ కమిటీ సభ్యుడు బండారు శరత్‌బాబు, పాపినేని సరోజన, ఎస్కే అభిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

### -ఎమ్మెల్సీకి వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు భద్రాచలం నియోజకవర్గ తెలంగాణ జన సమితి కోఆర్డినేటర్‌లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండ రామ్‌ను టీజెఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీతో మాట్లాడుతూ.. ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గంలోని చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఎమ్మెల్సీ స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలను వివరించి త్వరితగిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## దివ్యాంగ చిన్నారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని తల్లిదండ్రులకు దూరమై అనాధగా బతుకుతున్న చిన్నపిల్లలకు అంగవైకల్యం ఉన్న చెవిటి మూగవారు ఉన్నా వారికి భద్రాచలంలోని అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. గురువారం భద్రాచలంలోని అనాధ పిల్లల శిశు గృహం ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఆశ్రమంలోని పరిసరాలను పిల్లలకు అందుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత డీడబ్ల్యూఓని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాధ పిల్లలను పెంచి పోషించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అనాధ ఆశ్రమంలో చేరే పిల్లలకు వారు అనాధలం అన్న ఆలోచన వారి మనసులో రాకుండా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వారికి ప్రేమానురాగాలు చూపించాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా రోడ్లమీద తిరుగుతున్న అనాధ పిల్లలను గుర్తించి సంబంధిత అధికారులు తప్పనిసరిగా అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించాలని అన్నారు. అనాధాశ్రమంలో చేర్పించినంత మాత్రాన వారి బాధ్యత తీరలేదని వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుతున్నది లేనిది అప్పుడప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం పిల్లలతో సరదాగా మాటా మంచి మాట్లాడి అనాధలం అనే భావన మీ మనసులో రావద్దని, మీకు కావలసింది ఇక్కడ సిబ్బందిని అడిగి తీసుకోవాలని, శ్రద్ధగా చదువుకొని ప్రయోజకులు కావాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్నందున సంబంధిత ఆర్డీవో వారానికి రెండు మూడు సార్లు అయినా అనాధ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డీసీపీవో హరి కుమారి, డిడబ్ల్యూఓ స్వప్న కుమారి లేనిన, ఆర్ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



